teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 292 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 4 మార్చి 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## రాష్ట్ర మంత్రి పొన్నం లేఖకు స్పందించిన కేంద్ర మంత్రి

ఈ మేరకు లేఖ విడుదల చేసిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ



02



02

## రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి మీనాక్షి నటరాజన్ కార్యాచరణ

పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా వరుస సమీక్షలు



02

## టాలీవుడ్ హీరోలపై మాజీ ఉపరాష్ట్రపతి ఆగ్రహం వ్యక్తం

నెగిటివ్ క్యారెక్టర్లు వేసే వాళ్లే హీరోలవుతున్నారని వ్యాఖ్యలు

## నిండు గర్భిణి కౌన్సిలర్‌కు విధులు జీతాలు నిజామా..?

### నిజాలు నిగ్గు తేల్చుటలో అధికారుల నుండే చుక్కెదురు

పత్రికా ముఖంగా సమాచారం కోరగా


ఆశ్చర్యాన్ని కలిగిస్తున్న LDM వాఖ్యలు

RBO వరంగల్లో ఆర్టిఐ దరఖాస్తు చేసినా..

నేటికీ సమాచారం లేదు..!

వాస్తవాలా వెల్లడికి

జాప్యం ఎందుకు..?




02




తెలంగాణలో CFL సెంటర్ ఫర్ ఫైనాన్సియల్ లీటరసి పేరుతో విడ్స్ ఆర్గనైజషన్ అనుసంధానంగా (కాంట్రాక్టు / అగ్రిమెంట్) రూపాన అవగానా కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇది తెలిసిన విషయమే. కాగా ఇట్టి సెంటర్ ఫర్ ఫైనాన్సియల్ లీటరసి కేంద్రాల నిర్వహణలో కొన్ని అవకతవకలు జరిగినట్టుగా వచ్చిన ఆరోపణలు మరియు స్వల్ప ఆధారాలతో తీన్మార్ దినపత్రికలో ఇటీవల వరుస కథనాలు వెలువడడం జరిగింది.

## ఇంటర్మీడియట్ పరీక్షలకు సర్వం సిద్ధం

### మార్చి 5 నుంచి ఈ నెల 25 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు

ఉ. 8:45 కి పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని కీలక సూచనలు

5 నిమిషాల గ్రేస్ పీరియడ్ ఇస్తాం

బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య సమావేశం ఏర్పాటు




హైదరాబాద్, మార్చ్ 03 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ఇంటర్మీడియట్ పరీక్షలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. నాంపల్లి ఇంటర్ బోర్డు కార్యాలయంలో సోమవారం బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య, అధికారులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సెక్రటరీ మాట్లాడుతూ మార్చి 5 నుంచి ఈ నెల 25 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరగనున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి

మిగతా 2 లో

## మహిళా నిరుద్యోగులకు భారీ ఉద్యోగ నోటిఫికేషన్

మార్చి 8న నోటిఫికేషన్ విడుదల చేయనున్న సర్కార్

14 వేలు భర్తీ చేయనున్నట్లు మంత్రి సీతక్క వెల్లడి



హైదరాబాద్, మార్చ్ 03 (తీన్మార్ న్యూస్): అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు మార్చి 8న మహిళా నిరుద్యోగుల కోసం తెలంగాణ ప్రభుత్వం భారీ ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయనుంది. ఏకంగా 14 వేల అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల

మిగతా 2 లో

## మహిళా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు

ప్రత్యేక పథకాల ద్వారా ప్రోత్సహించేందుకు చర్యలు

- మొదటి విడతలో 14 చోట్ల ఏర్పాటు
- ఒక్కో స్టేషన్‌లో ఒక్కో వెరైటీ
- సికింద్రాబాద్ స్టేషన్‌లో పిండి వంటలు
- వరంగల్ స్టేషన్‌లో తృణధాన్యాలు
- ఘన్‌పూర్ స్టేషన్ లో చేతి ఉత్పత్తులు
- శంకర్ పల్లిలో జూట్, క్లాత్ బ్యాగులు




హైదరాబాద్, మార్చ్ 03 (తీన్మార్ న్యూస్): మహిళా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతున్నది. మహిళలను ఆర్థిక పరిపుష్టి చేస్తే ఆ కుటుంబం బలోపేతం అవుతుందని

మిగతా 2 లో




02

## గోదావరి జలాలపై సమస్యలు ఎదురుకోవడానికి సిద్ధంగాలేం

తేల్చి చెప్పేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## గల్ఫ్ అమరుల సంస్మరణ సభకు సన్నాహాలు

సహపంక్తి భోజన కార్యక్రమంలో పాల్గొననున్న సీఎం రేవంత్‌రెడ్డి




హైదరాబాద్, మార్చ్ 03 (తీన్మార్ న్యూస్): గల్ఫ్ దేశాలలో మరణించిన కార్మికుల కుటుంబాలతో హైదరాబాద్, ప్రజాభవన్‌లో త్వరలో 'గల్ఫ్ అమరుల సంస్మరణ సభ' ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తోందని తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే అనిల్ ఈరవత్రి ఒక ప్రకటనలో తెలిపారు. గల్ఫ్ మృతుల కుటుంబ సభ్యులతో సీఎం ఏ. రేవంత్ రెడ్డి సహపంక్తి భోజన కార్యక్రమంలో

మిగతా 2 లో

## మహిళలకు ఇచ్చిన హామీల సాధనకై పోస్టు కార్డు ఉద్యమం

ప్రారంభించినట్లు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వెల్లడి



హైదరాబాద్, మార్చ్ 03 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఇచ్చిన హామీల సాధనకై పోస్టు కార్డు ఉద్యమాన్ని మొదలుపెట్టినట్లు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చెప్పారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో మహిళా కార్యకర్తల నుంచి సేకరించిన 10 వేల పోస్టుల కార్డులను సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పంపిస్తున్నామని మార్చి 8 లోపు

మిగతా 2 లో

## ఐటీ ఉద్యోగులకు టీజీఎస్ఆర్టీసీ గుడ్‌న్యూస్

ఆరు కొత్త గ్రీన్ మెట్రో లగ్జరీ ఎలక్ట్రిక్ ఏసీ బస్సుల ఏర్పాటు



హైదరాబాద్, మార్చ్ 03 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ లోని ఐటీ ఉద్యోగులకు టీజీఎస్ఆర్టీసీ గుడ్‌న్యూస్ చెప్పింది. ఐటీ కారిడార్‌లో పనిచేసే ఉద్యోగుల సౌకర్యార్థం ఆరు కొత్త గ్రీన్ మెట్రో లగ్జరీ ఎలక్ట్రిక్ ఏసీ బస్సులను ఏర్పాటు

మిగతా 2 లో



## కిషన్ రెడ్డిపై పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర విమర్శలు

కేసీఆర్‌తో కుమ్మక్కు అయ్యారని ఆరోపణలు

హైదరాబాద్, మార్చ్ 03 (తీన్మార్ న్యూస్): కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డిపై పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర విమర్శలు చేశారు. కిషన్ రెడ్డి, కేసీఆర్‌తో కుమ్మక్కు అయ్యారని ఆరోపించారు. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని తెలిపారు. కేసీఆర్

మిగతా 2 లో

## మోగనున్న మరో ఎన్నికల నగారా

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల ఎన్నిక నోటిఫికేషన్ విడుదల




02


# నిండు గర్భిణి కౌన్సిలర్ కు "విధులు", జీతాలు నిజామా..?




తెలంగాణ బ్యూరో, మార్చి 03 (తీన్మార్ న్యూస్): కాగా ఇట్టి వార్తా కథనాలకు ఆర్బీఐ స్పందించి విచారించినట్లుగా సమాచారం. ఐతే ఈ కేంద్రాల నిర్వహణలో ఉత్పన్నమైన ఈ ఆరోపణల నేపథ్యంలో ములుగు జిల్లాలో ఓ సెంటర్ ఫర్ ఫైనాన్సియల్ లీటరసి కేంద్రానికి సంబంధించి "నిండు గర్భిణీకి విధులు, జీతాల చెల్లింపులు నిజామా..?" అనే వార్తా కథనం వెలువడగా.. ఈ ఆరోనల తాలూకు వాస్తవాలను బట్టబయలు చేయుటకు మరిన్ని ఆధారాల సేకరణకు తీన్మార్ దినపత్రిక ఆధ్వర్యంలో ప్రత్యేక స్టింగ్ ఆపరేషన్ చేస్తున్న నేపథ్యంలో ములుగు ఎల్డిఎం (LDM) ని వాస్తవాలను బహిర్గతం చేయుటకు సంబంధిత జవాబుదారి సమాచారాన్ని పత్రికా ముఖంగా దరఖాస్తు చేస్తూ కోరగా.. నేటికీ 40 రోజులు గడుస్తున్నా కోరిన సమాచారం అందడంలేదు. ఈ నేపథ్యంలో ములుగు LDMని కాంటాక్ట్ చేయగా పత్రికా ముఖంగా దరఖాస్తులో కోరినదానికి రెస్పాన్స్ కావాల్సిన అవసరం లేదంటున్నారు.. వాళ్ళేం సప్పుడు చేస్తలేరు.. అంటూ బదులు ఇవ్వడంలో అనేక సందేహాలు రేకెత్తుతున్నాయి. అసలు LDM కార్యాలయంలో అడిగిన సమాచారం లభ్యం కాదా..? ఆర్థిక లావాదేవీల ఒచర్స్ నకలు కాపీలు LDM ల వద్ద ఉండవా..? రెస్పాన్స్ కావాల్సిన అవసరం లేదు అన్నదెవరు..? ఇవ్వకపోవడానికి కారణాలేంటి..? అనే సందేహాలే కాక జవాబుదారితనానికి సంబందించిన సమాచారం అది కూడా సంస్థగత, ప్రాజెక్టు నిధుల దుర్వినియోగం సంబంధిత, వ్యక్తి (నిండు గర్భిణీ) ప్రాణాపాయ పరిస్థితుల్లో విధుల ఆరోపణల నేపథ్యంలో ఒక పత్రికా ముఖంగా కోరితే సహకరించకపోవడం లేదా సమాచారం అందించలేకపోవడం వెనుక ఉన్న కారణాలేంటి, వాస్తవాలు వెలుగులోకి రాకుండా చేయడానికేనా..? లేక తీగ లాగితే డొంక కదిలింది అనే చందాన నిర్వాహకులతో కలిసి అధికారులు కూడా అక్రమాలకు పాల్పడుతున్నారా..? గతంలో CFL కేంద్రం పై వచ్చిన ఆరోపణలకు LDM మరియు యాజమాన్యం స్పందించిందా.. లేదా..? స్పందిస్తే వాస్తవాలను ఎందుకు బహిర్గతం చేయలేదు. తప్పిదాలు జరిగిన కారణంగానే వాస్తవాలను నిగ్గు తేల్చుటకు ప్రయత్నిస్తున్న తీన్మార్ దినపత్రికకు సమాచారం అందించడం లేదా అనే సందేహాలు రేకెత్తుతున్నాయి. కాగా వాస్తవాలను పత్రికా ముఖంగా బహిర్గతం చేయుటకు సహకరించకపోవడం అనేది ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. పత్రికా ముఖంగా సమాచారం కోరినా ఇవ్వకపోవడం.. రెస్పాన్స్ కావాల్సిన అవసరం లేదనడం లాంటి సందర్భాలు అనుమానాలను మరింత బలపరు-



ములుగు LDMకు పత్రికా ముఖంగా చేసిన దరఖాస్తు


RBO 4 వరంగల్ అర్బన్ లో చేసిన ఆర్టీఐ దరఖాస్తు.. 50 రోజులు దాటుతున్నా రాని సమాచారం

స్తున్నాయి. ఏదేమైనా పత్రికా ముఖంగా వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడానికి ఉన్నత అధికారులు సహకరించాలి. ఉన్నతాధికారులు ఈ ఆరోపణలపై పూర్తి విచారణ కావించి అసలు నిధుల దుర్వినియోగాన్ని సంబంధిత వాస్తవాలను బహిర్గతం చేసి తగు చర్యలు తీసుకోవాలి.

**ఆర్టీఐ దరఖాస్తుకు 50రోజులు**

నేటికీ అందని సమాచారం.. పౌర హక్కుకు భంగం

కాగా RBO 4 వరంగల్ అర్బన్ లో CFL కేంద్రాలకు సంబంధించిన జవాబుదారి మరియు చట్టబద్ధత ను తెలుపు, వాస్తవ అవస్థావాల నిగ్గు తేల్చుటకు సంబంధించిన పలు అంశాలతో సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం ఆర్టీఐ దరఖాస్తు చేసి 50 రోజులు అవుతున్నా సమాచారం రావడంలేదు. ఈ నేపథ్యంలో ఆర్టీఐ పౌర హక్కుకు సైతం భంగం వాటిల్లుతున్నది.

# గల్ఫ్ అమరుల సంస్మరణ సభకు సన్నాహాలు

మొదటి పేజీ తరువాయి

పాల్గొని వారికి భరోసా ఇవ్వనున్నారని ఆయన తెలిపారు. తన విజ్ఞప్తి మేరకు స్పందించిన ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి 94 మంది గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున రూ.4 కోట్ల 70 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా సొమ్ము వారి ఖాతాలకు ఈనెల ఒకటిన జమ చేయించారని అనిల్ ఈరవత్రి తెలిపారు. గల్ఫ్ కార్మికులు ఆయురారోగ్యాలతో, క్షేమంగా మాతృభూమికి తిరిగి రావాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆశిస్తున్నది. కానీ దురదృష్ట వశాత్తు గల్ఫ్ దేశాలలో అకాల మరణం చెందిన మన తెలంగాణ ప్రవాసీ కార్మికుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వం సంకల్పించిందని ఆయన తెలిపారు. భారత దేశ సరిహద్దులు దాటి ఎడారి దేశాలలో పనిచేస్తూ మృతి చెందిన కార్మికులు సైనికుల లాంటి వారని, విదేశీ మారక ద్రవ్యం పంపిస్తూ ఆర్థిక జవాన్లుగా సేవలందించిన వారిని 'గల్ఫ్ అమరులు' గా స్మరించుకొని వారిని గౌరవించడం కోసం సీఎం రేవంత్ రెడ్డి ఈ 'గల్ఫ్ భరోసా' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అనిల్ ఈరవత్రి తెలిపారు.

# గోదావరి జలాలపై సమస్యలు ఎదురుకోవడానికి సిద్ధంగాలేం

తెలంగాణ బ్యూరో, మార్చ్ 03 (తీన్మార్ న్యూస్): కృష్ణా జలాల్లో తెలంగాణ ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నదో అలాంటి సమస్య గోదావరి ప్రాజెక్టులపై ఎదురుకోవడానికి తెలంగాణ సిద్ధంగా లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం ఢిల్లీ పర్యటనకు వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలిసి కేంద్ర జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్ తో భేటీ అయ్యారు. ఈ భేటీ అనంతరం మీడియా మాట్లాడిన సీఎం సాగునీటి ప్రాజెక్టులు, నీటి కేటాయింపులు, నీటి వినియోగంపై కేంద్ర మంత్రితో చర్చించామన్నారు. ప్రస్తుతం నిర్మిస్తున్న ప్రాజెక్టుల అనుమతులు, నీటి కేటాయింపుల అంశాన్ని ప్రధాన ఎజెండాగా మంత్రితో చర్చించామన్నారు. గోదావరి జలాలను మూసీకి అనుసంధానించాలని ఇటీవలే ప్రధాని మోడీని కోరామని, తెలంగాణ ప్రాంతంలో గోదావరి నదిపై నిర్మిస్తున్న ప్రాజెక్టుల నీటి కేటాయింపులు పూర్తిగా పరిష్కారం కావాలన్నారు. మా ప్రాజెక్టులకు పూర్తి స్థాయిలో నీటి కేటాయింపులు జరిగిన తర్వాతనే వరద జలాల మిగులు లెక్క తేలుతుందన్నారు. అది జరగకుండా శాశ్వతంగా కట్టాల్సిన మా నికర జలాల ప్రాజెక్టులపై ఏపీ ప్రభుత్వం పెడుతున్న అభ్యంతరాలను ఉపసంహరించుకోవాలన్నారు. మా నికర జలాలపై ఆధారపడి నిర్మిస్తున్న పాలమూరు-రంగారెడ్డి, సమ్మక్క-సారక్క, సీతరామ, ఇతర ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపే ఇప్పటి వరకు జరగలేదు. అలాంటప్పుడు సముద్రంలో కలుస్తున్న నీళ్లను మేము వాడుకుంటే అభ్యంతరం ఏంటని ఆంధ్రప్రదేశ్ వాదించడం సరికాదన్నారు. ఆంధ్రప్రదేశ్ మా ప్రాజెక్టులపై ఎందుకు అభ్యంతరం చెబుతోందని ప్రశ్నించారు. తెలంగాణకు నీటి కేటాయింపులు జరిగాక అప్పుడు ఏపీ ప్రభుత్వం డీపీఆర్ ఇస్తే దానిపై జీఆర్ఎంబీలో చర్చ చేద్దామన్నారు. బనకచర్లపై ఏపీ ప్రభుత్వం నుంచి ఎలాంటి డీపీఆర్ రాలేదని కేంద్ర మంత్రి చెప్పారన్నారు.

**మా లెక్క తేలీతేనే మీ లెక్క తేలేది:**

ఏపీలో అధికార పక్షం కేంద్రంలోని ఎన్డీయేలో మిత్రపక్షంగా ఉందని తెలంగాణ ప్రాజెక్టులకు త్వరగా అనుమతులు ఇప్పిచేలా చూడాలన్నారు. మా అనుమతులు క్లియర్ అయితే ఏపీ అనుమతులు కూడా క్లియర్ అవుతాయన్నారు. మా ప్రాజెక్టుల విషయం గందరగోళంలో ఉండగా వరద జలాలపై ఏపీలో ప్రాజెక్టులు నిర్మిస్తామంటే కచ్చితంగా తెలంగాణకు అభ్యంతరం ఉంటుందన్నారు. ఈ విషయంలో శషబిషలకు తావులేదని తెలంగాణ ప్రభుత్వానికి స్పష్టత ఉన్నదన్నారు. గోదావరి నదిపై తెలంగాణ నిర్మిస్తున్న ప్రాజెక్టులన్నింటికి అనుమతులు, నీటి కేటాయింపులు వచ్చాక మిగతా వాటిమీద చర్యలు తీసుకునేందుకు తెలంగాణ ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదన్నారు. ఎస్ఎల్ బీసీ ప్రమాదంపై కేంద్ర మంత్రికి వివరించామన్నారు.

# ఐటీ ఉద్యోగులకు టీజీఎస్ఆర్టీసీ గుడ్‌న్యూస్

మొదటి పేజీ తరువాయి

చేశారు. 216W నెంబర్ గల బస్సు లింగంపల్లి- మెహాదీపట్నం రూట్‌లో నడవనుంది. వయా నల్లగండ్ల, విప్రో సర్కిల్, నానక్‌రామ్‌గూడా, కాజా గూడా, టోలిచౌకి, మెహిదీపట్నం రూట్ వరకు రాకపోకలు ఉంటాయి. 216G నెంబర్ గల బస్సు లింగంపల్లి-లక్ష్మీ జీఏఆర్. వయా నల్లగండ్ల, క్యూ సిటీ, విప్రో సర్కిల్, లక్ష్మీ జీఏఆర్ రూట్‌లో రాకపోకలు సాగిస్తాయి. ఈ సదుపాయాన్ని ఐటీ ఉద్యోగులు వినియోగించుకుని సంస్థను ఆదరించాలని సోమవారం సంస్థ ఎండీ సజ్జనార్ ఎక్స్ ఖాతా ద్వారా వెల్లడించారు. ఈ బస్సుల్లో సౌకర్యవంతమైన, పర్యావరణ అనుకూల ప్రయాణం ఉంటుందని తెలిపారు. కాగా, సజ్జనార్ ట్వీట్‌కు పలువురు నెటిజన్లు తమ అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ ఎలక్ట్రిక్ బస్సులు సౌకర్యవంతంగా లేవని, ప్రతి సారి కూడా బస్సు బ్రేక్ వేసే సమయంలో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రసాద్ జూకంటి అనే నెటిజన్ కామెంట్ పెట్టారు. ఈ కామెంట్‌పై టీజీఎస్ఆర్టీసీ స్పందించింది. పరిశీలనకు పలువురు అధికారులకు సూచనలు చేసింది. మరి మణికొండ ఐటీ వారికి లేవా సార్ బ్యాటరీ బండ్లు? అంటూ మరో నెటిజన్ కామెంట్ పెట్టారు.




# రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి మీనాక్షి నటరాజన్ కార్యాచరణ



హైదరాబాద్, మార్చ్ 03 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసేందుకు ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ కార్యచరణ చేపట్టారు. అందులోభాగంగా పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా వరుస సమీక్షాలను ఆమె నిర్వహిస్తున్నారు. ఆ క్రమంలో మంగళవారం మధ్యాహ్నం 2.00 గంటలకు మెదక్, సాయంత్రం 5.00 గంటలకు మల్కాజ్‌గిరి పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా ఆమె అధ్యక్షతన సమీక్ష నిర్వహించనున్నారు. అలాగే బుధవారం ఉదయం 11.00 గంటలకు కరీంనగర్, మధ్యాహ్నం 2.00 గంటలకు ఆదిలాబాద్, సాయంత్రం 5.00 గంటలకు పెద్దపల్లి పార్లమెంట్ల వారీగా నియోజకవర్గాల నేతలు పార్టీ కేడర్‌తో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. మరోవైపు వరుసగా ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతోన్నాయి. ఈ ఎన్నికలు పూర్తయిన అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. అలాగే పార్టీ ఫిరాయింపుల కారణంగా ఉప ఎన్నికల వచ్చే అవకాశముంది. ఆ యా ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించేందుకు ఎలా ముందుకు వెళ్లాలనే అంశాలపై చర్చించే అవకాముందని సమాచారం. అదే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకొని ప్రతిపక్షాలు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి. అలాంటి వేళ.. జిల్లాల్లో నియోజకవర్గాల స్థాయిలో ఉన్న లోపాలను ఎలా సరి చేసుకోని ముందుకు వెళ్లాలనే అంశాలపై చర్చించ వచ్చు. ఇంకోవైపు తెలంగాణ రాష్ట్ర పార్టీ వ్యవహారాల బాధ్యురాలిగా ఇటీవల మీనాక్షి నటరాజన్ బాధ్యతలు చేపట్టారు. ఆ క్రమంలో ఆ బాధ్యతలు చేపట్టేందుకు తొలిసారిగా ఆమె హైదరాబాద్ వచ్చారు. తన వస్తున్న సందర్భంగా నగరంలో భారీ ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయవద్దని సూచించారు. అలాగే గాంధీ భవన్‌తోపాటు ఆ ప్రాంగణంలో పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఫొటోలు మాత్రమే ఉండాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఈ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని పార్టీ కేడర్‌కు పీసీసీ అధినేత మహేష్ కుమార్ గౌడ్ సూచించారు. అదీకాక ఈ బ్యానర్లు, ఫ్లెక్సీల వల్ల పార్టీ గెలుపు అసాధ్యమని ఇటీవల జరిగిన పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో ఆమె స్పష్టం చేశారు. ప్రజల మధ్య వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని వారికి పార్టీ వ్యవహారాల బాధ్యులు మీనాక్షి నటరాజన్ దిశా నిర్దేశం చేశారు.

# మహిళా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు



మొదటి పేజీ తరువాయి

భావించి వారికోసం ప్రత్యేక పథకాలను రూపొందిస్తూ ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటున్నది. ఇప్పటికే స్వయం ఉపాధి కోసం జిల్లా కేంద్రాల్లోని మహిళా ప్రాంగణాల్లో శిక్షణను ఉచితంగా ఇస్తున్నది. ప్రస్తుతం రైల్వే స్టేషన్లలో మహిళా స్వయం సహాయక బృందాల స్టాళ్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. రాష్ట్రంలో ఉన్న 50 రైల్వే స్టేషన్లలో 50 స్టాళ్లు ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం రైల్వే శాఖను సెర్ప్ అధికారులు ఒప్పించారు. ప్రతి రైల్వే స్టేషన్‌లో ఒక స్టాల్ ఏర్పాటు చేసి వాటి నిర్వహణ బాధ్యతను స్వయం సహాయక బృందాలకు ఇవ్వనున్నారు. వాటిలో తెలంగాణ రుచులు, ఉత్పత్తులు ఉంచనున్నారు. మొదటి విడతలో 14 మహిళా స్టాళ్లకు రైల్వే అనుమతులు మంజూరు చేసింది. ఇప్పటికే 7 స్టాళ్లను ప్రారంభించినట్లు తెలిసింది. ఈ స్టాల్స్ ఏర్పాటుతో ఆదాయంతో పాటు వారి ఉత్పత్తులను దేశానికి పరిచయం చేయబోతున్నారు.

**స్టాళ్లలో లభించేవి ఇవే**

ప్రస్తుతం 14 మహిళా స్టాళ్లలో ఒక్కో స్టేషన్‌లో ఒక్కో వెరైటీ వస్తువులు అందుబాటులో ఉంచుతున్నారు. వరంగల్ స్టేషన్‌లో తృణధాన్యాలు, జూట్ బ్యాగులు సికింద్రాబాద్ స్టేషన్‌లో పిండి వంటలు, స్టేషన్ ఘన్ పూర్ స్టేషన్‌లో చేతి ఉత్పత్తులు, ఖమ్మంలో సకినాలు, లడ్డూలు, కారంపూస, రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లిలో జూట్ బ్యాగులు, క్లాత్ బ్యాగులు, వికారాబాద్‌లో గాజులు, పూసలు, హారాలు, యాదాద్రి భువనగిరిలో తెలంగాణ పిండివంటకాలు, జనగామలో చేతివృత్తులు, స్థానికంగా లభించే ఉత్పత్తులు, నల్గొండ జిల్లా చర్లపల్లిలో పోచంపల్లి చీరలు, ఇకో ఫ్రెండ్లీ టీ కప్స్, కుండలు, బౌల్స్, వాటర్ బాటిళ్లు, ఆసిఫాబాద్ సిర్పూర్‌లో సకినాలు, మురుకులు, కారంపూస, హెూంమేడ్ వంటకాలు, భద్రాచలంలో పచ్చళ్లు, కరీంనగర్‌లో తృణధాన్యాలు రైల్వే స్టాళ్లలో అందుబాటులో ఉంచుతున్నట్లు అధికారులు తెలిపారు. మహిళలకు ఆర్థిక చేయూతనిచ్చేలా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తున్నదని వెల్లడించారు.

**మంత్రి సీతక్క చొరవ**

కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి నుంచి మహిళా సంక్షేమంపై ప్రత్యేక దృష్టిసారించింది. మహిళా సంక్షేమ శాఖ మంత్రిగా సీతక్క బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి మహిళల కోసం ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. పథకాల అధ్యయనంతో పాటు ఏ మేరకు సత్ఫలితాలు ఇస్తాయని గ్రౌండ్ రిపోర్టు తెలుసుకున్న తర్వాతే వాటి అమలుకు చర్యలు తీసుకుంటున్నారు. సంక్షేమంతోపాటు మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశంతో రైల్వే స్టేషన్లలో మహిళా స్టాళ్ల ఏర్పాటుకు చొరవ తీసుకున్నారు. రైల్వేశాఖ అధికారులను ఒప్పించి రాష్ట్రంలో ఉన్న 50 స్టేషన్లలో తొలి విడతగా 14 ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ స్టాళ్ల ఏర్పాటుతో తెలంగాణ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలువబోతుందని తెలిపారు.

# రాష్ట్ర మంత్రి పొన్నం లేఖకు స్పందించిన కేంద్ర మంత్రి




తెలంగాణ బ్యూరో, మార్చ్ 03 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర రవాణాశాఖలోని వివిధ అంశాలపై మంత్రి పొన్నం ప్రభాకర్ రాసిన లేఖకు కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ స్పందించారు. ఈ మేరకు ఆయన తాజాగా ఒక లేఖ విడుదల చేశారు. ముఖ్యమంత్రి తెలంగాణ పంపిన ఇనిస్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ అండ్ రీసెర్చ్ ప్రతిపాదనలపై నితిన్ గడ్కరీ రియాక్ట్ అయ్యారు. 2.5 కోట్ల జనాభాకు ఒక ఐడీటీఆర్‌కి మాత్రమే అర్హత కలిగి ఉంటుందని, ఇప్పటికే కరీంనగర్ లో ఐడీటీఆర్ పనిచేస్తోందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. 3 ప్రాంతీయ డ్రైవింగ్ శిక్షణ కేంద్రాలు, ఒక డ్రైవింగ్ శిక్షణ కేంద్రం కోసం రాష్ట్రం అర్హత సాధించిందని శుభవార్త చెప్పారు. వీటి ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపవచ్చని స్పష్టం చేశారు. ఆటోమేటిక్ స్టేషనులకు కేంద్ర ప్రభుత్వం 30 శాతం గ్రాంట్ అందిస్తుందని, జిల్లాకి రూ.1.50 కోట్లు మంత్రిత్వ శాఖ నోటిఫై చేసిన జిల్లాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వబడుతుందని నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. కాగా, దేశ రాజధాని న్యూఢిల్లీలో మాదిరిగా హైదరాబాద్‌లోనూ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ అండ్ రీసెర్చ్(ఐడీటీఆర్)ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కేంద్ర మంత్రికి గతంలో విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి రావాల్సిన నేషనల్ హైవేలు లాంటి వివిధ అంశాలను ప్రస్తావిస్తూ కేంద్ర మంత్రికి మంత్రి పొన్నం లేఖ రాశారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలకు సర్వం సిద్ధం

మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు 8:45 కి పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని కీలక సూచనలు చేశారు. 8:45 వరకు కేంద్రానికి చేరుకుంటే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది ఉ ండదన్నారు. 5 నిమిషాల గ్రేస్ పీరియడ్ ఇస్తాం కానీ ఆ అవకాశం రాకుండా విద్యార్థులు చూసుకోవాలని, ముందుగా వస్తే విద్యార్థులకు సేఫ్ ఉంటదని తెలిపారు. ముందుగా వస్తే విద్యార్థులకు టైం ఉంటుందని, ఓఎంఆర్ షీట్ ఫీల్ చేసుకొనే అవకాశం ఉంటుందని చెప్పారు. పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని కీలక నిబంధనలు తెలిపారు. ముఖ్యంగా ఎలాంటి రకమైన వాచ్ కూడా అనుమతి ఉండదని స్పష్టం చేశారు. ప్రశ్న పత్రాలు పోలీస్ ఎస్కార్ట్‌తో సెంటర్‌కి చేరుతాయని అన్నారు. హాల్ టికెట్ మీద లొకేషన్ క్యూ ఆర్ కోడ్ ఉంటుందని, ముందు రోజే ఎగ్జామ్ సెంటర్ చూసుకుంటే విద్యార్థులకు ఇబ్బందిగా ఉండదని సూచించారు. స్ట్రాంగ్ రూమ్‌కి మెటీరియల్ పంపించామని, జిల్లాలో కలెక్టర్, ఎస్పీ అందరితో మీటింగ్ జరిగిందని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 1532 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 9,96,971 మంది ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు వెల్లడించారు. 29,992 మంది ఇన్విజిలేటర్లు, 1532 డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, 1532 పరీక్ష పర్యవేక్షకులు చీఫ్ సూపరింటెండెంట్స్, 72 ఫ్లయింగ్ స్క్వాడ్స్, 124 సిటింగ్ స్క్వాడ్స్‌తో పర్యవేక్షణ చేయనున్నట్లు పేర్కొన్నారు. నాంపల్లి ఇంటర్ బోర్డులో కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణలో పరీక్ష కేంద్రాలు ఉన్నాయని వెల్లడించారు. పరీక్ష కేంద్రంలో సెంటర్‌ని బట్టి 5 నుంచి 6 సీసీ కెమెరాలు ఉంటాయన్నారు. పరీక్ష సమయంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, టీజీపీఎస్సీ గైడ్ లైన్స్ ప్రకారం పరీక్షలు నిర్వహిసున్నామని కీలక వ్యాఖ్యలు చేశారు.

# మహిళా నిరుద్యోగులకు భారీ ఉద్యోగ నోటిఫికేషన్

మొదటి పేజీ తరువాయి

నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేయనుంది. మహిళా దినోత్సవం రోజున 14 వేల అంగన్ వాడీ టీచర్లు, హెల్పర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు స్త్రీ శిశు సంక్షేమ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క తెలిపారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో మార్చి 8న లక్ష మందితో సభ నిర్వహించనున్నట్లు మంత్రి వెల్లడించారు. అదేరోజు ఖాళీల భర్తీకి సంబంధించి నియామక ప్రకటనను విడుదల చేస్తామని స్పష్టం చేశారు. దేశంలో అత్యున్నత మహిళా సాధికారిత విధానం రూపకల్పనకు ఉన్నద స్థాయి అధ్యయన కమిటీ వేయబోతున్నమని తెలిపారు. మహిళా దినోత్సవం రోజునే మహిళా సంఘాలు కొనుగోలు చేసిన 50ఆర్టీసీ అద్దె బస్సులను ప్రారంభిస్తామన్నారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, ప్రమాద బీమా చెక్కులను పంపిణీ చేస్తామన్నారు. 31జిల్లాల్లో మహిళా సంఘాలతో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు పెట్రో కంపనీలతో ఒప్పందాలు చేసుకుంటామని తెలిపారు. 32జిల్లాల్లో 64మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాట్లకు వర్చువల్ గా శంకుస్థాపన చేస్తామననారు. డ్రైవింగ్ లో శిక్షణ పొందిన మహిళలకు సబ్సిడీ ఆటోలు అందిస్తామన్నారు. మెప్మా, సెర్ఫ్ ల విలీన నిర్ణయం ప్రకటన ఉంటుందన్నారు.

# టాలీవుడ్ హీరోలపై మాజీ ఉపరాష్ట్రపతి ఆగ్రహం వ్యక్తం

హైదరాబాద్, మార్చ్ 03 (తీన్మార్ న్యూస్): టాలీవుడ్ హీరోల పై మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. సినిమాల్లో నెగిటివ్ కేరక్టర్లు చేస్తున్నారంటూ మండిపడ్డారు. సినిమా అంటే ప్రజలకు మంచి సందేశం ఇచ్చేదని, కానీ ఇప్పుడు నెగిటివ్ క్యారెక్టర్లు వేసే వాళ్లే హీరోలవుతున్నారని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో జరిగిన సినీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో తప్పుడు విధానాలు పాటించే వాళ్లను హీరోలుగా చూపిస్తున్నారన్నారు. సినిమా అంటే వ్యాపారం కాదని, మంచి విషయాన్ని తెలియజేసేదన్నారు. పాత రోజుల్లో కూడా విలన్లు ఉండేవాళ్లని, కానీ సినిమా చివరలో మంచి సందేశం ఉండేదని వెంకయ్యనాయుడు చెప్పారు. ఇప్పుడు సినిమాలు అలా రావడం లేదు. విలన్లనే హీరోలుగా చూపిస్తున్నారు. నటన బాగా చేయడం వేరని, కేరక్టరైజేషన్ వేరు. దేశద్రోహులు, స్మగ్లర్లు, తప్పుడు విధానాలుగా చూపించే కేరక్టర్లు చేయకూడదు. అలాంటి సినిమాలను పిల్లల ముందు అసలు పెట్టకూడదు. మంచిగా ప్రమాణాలు పాటించాలి. మంచి నటులను ఎంపిక చేసుకోవాలి. మళ్లీ ఇప్పుడు పిలిస్తే రామారావు, నాగేశ్వరరావు లాంటి హీరోలు రారుకదా?అని వెంకయ్య నాయుడు హాట్ కామెంట్స్ చేశారు.

# ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఘటనపై హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం

హైదరాబాద్, మార్చ్ 03 (తీన్మార్ న్యూస్): ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఘటన పై హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. టన్నెల్‌లో చిక్కుకున్న వాళ్లను సురక్షితంగా బయటకు తీసుకురావాలంటూ నేషనల్ యూనియన్ ఫర్ మైగ్రెంట్ వర్కర్స్ పిల్ దాఖలు చేసింది. ఘటన జరిగి 10 రోజులైనా కార్మికుల ఆచూకీ లేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లింది. తెలంగాణ ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ (ఏజీ) సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. టన్నెల్ సహాయక చర్యల్లో ఆర్మీ, సింగరేణి రెస్క్యూ టీం, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు పాల్గొంటున్నాయని 24 గంటలూ సహాయక చర్యలు కొనసాగిస్తున్నామని ఏజీ తెలిపారు. సహాయక చర్యలను ప్రభుత్వం క్షుణ్ణంగా పరిశీలిస్తోందని చెప్పారు. ఏజీ తెలిపిన వివరాలను నమోదు చేసిన హైకోర్టు పిల్‌పై విచారణను ముగించింది.

# మహిళలకు ఇచ్చిన హామీల సాధనకై పోస్టు కార్డు ఉద్యమం

మొదటి పేజీ తరువాయి

మహిళలకు నెలకు రూ.2500 హామీపై ప్రకటన చేయకపోతే లక్షలాది పోస్టు కార్డులను రాసి ఢిల్లీలో ఉన్న సోనియా గాంధీకి పంపిస్తామని హెచ్చరించారు. సోమవారం హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడిన కవిత మహిళలకు విషయంలో సీఎం రేవంత్ రెడ్డి మానవీయంగా ఆలోచించడం లేదన్నారు. ఆడబిడ్డల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి నిర్లక్ష్యం తగదని విమర్శించారు. సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీ మాట్లాడక ముందే మహిళా బిల్లు కోసం తెలంగాణ జాగృతి ఢిల్లీలో ధర్నా చేసిందని గుర్తు చేశారు. మహిళా బిల్లు రావడంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర లేదని, మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలుకు కాంగ్రెస్ పార్టీ కేంద్రంపై ఎందుకు ఒత్తిడి చేయడం లేదని ప్రశ్నించారు.

# కిషన్ రెడ్డిపై పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర విమర్శలు

మొదటి పేజీ తరువాయి



మీద ప్రేమ ఉండొచ్చు కానీ అభివృద్ధి విషయంలో కాళ్ళు లాగే పని చేయొద్దని సూచించారు. పదేళ్లుగా ప్రధాని దగ్గరికి వెళ్ళి తెలంగాణ నిధులపై చర్చ చేశారా? అని ప్రశ్నించారు. కేంద్రం తెలంగాణకి ఏం ఇచ్చింది అంటే కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు మంత్రి పదవి ఇచ్చిందని మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. కేంద్రం సహకరిస్తే తెలంగాణ నెంబర్ వన్ అవుతుందని అన్నారు. మరోవైపు మూసీ ప్రక్షాళనకి మద్దతు లేదని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ట్రిపుల్ ఆర్ వద్దా? స్కిల్ యూనివర్సిటీ వద్దా? అని అన్నారు. కేసీఆర్ కులంకి చెందిన రామ్మోహన్ నాయుడిని తెలంగాణకి తీసుకు వచ్చి కేసీఆర్‌ను పొగిడే పని చేశారు కిషన్ రెడ్డి అని అన్నారు. ఎయిర్ పోర్టులు ఎవరిస్తారు. సీఎం రేవంత్ మోడీని ఎన్ని సార్లు అడిగితే ఇచ్చారు ఎయిర్ట్ పోర్ట్ అని ప్రశ్నించారు. కిషన్ రెడ్డి మీరు తెలంగాణ బిడ్డ కాదా? అని ప్రశ్నించారు. తెలంగాణ గురించి ఎందుకు పట్టించుకోవడం లేదని అన్నారు. పట్టించుకుని ముందుకు వెళ్ళాలి అనుకునే రేవంత్ రెడ్డిని అడ్డుకుంటున్నారు. అభివృద్ధిని అడ్డుకుంటున్న కేసీఆర్, కిషన్ రెడ్డిలను ప్రజలు గమనిస్తున్నారని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు.

## 4వ బెటాలియన్లో బ్యాట్మింటన్ పోటీలు



మామనూర్, మార్చి 03 (తీన్మార్ న్యూస్): మామనూర్ నాలుగవ బెటాలియన్ ఆవరణలో సోమవారం నుండి బ్యాంక్ అఫ్ మహారాష్ట్ర హన్మకొండ వారు బెటాలియన్ లోని ఆఫీసర్స్ మరియు సిబ్బందికి బ్యాట్మింటన్ పోటీలను నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా గౌరవ అడిషనల్ కమాండెంట్ ఎం.ఐ. సురేష్ వచ్చి పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ వీరన్న, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రవి, వెంకటేశ్వర్లు, రాజ్కుమార్, అశోక్, కృష్ణ బ్యాంక్ మేనేజర్ రమేష్, బెటాలియన్ ఆఫీసర్స్ మరియు సిబ్బంది పాలుగొన్నారు.

## స్కానింగ్ సెంటర్లలో "స్పెషల్ డ్రైవ్" తనిఖీ





జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మార్చి 03 (తీన్మార్ న్యూస్): కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ హైదరాబాద్ ఆదేశానుసారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా నందుగల అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్లను స్పెషల్ డ్రైవ్ పీసీపీఎన్డి కమిటీ మెంబర్స్ ద్వారా కలెక్టర్ ఆదేశానుసారం నేడు తనిఖీలు నిర్వహించడం జరిగినది, ఆర్ఆర్ డయాగ్నస్టిక్స్, లక్ష్మి డయాగ్నస్టిక్స్, కిరణ్ హాస్పిటల్, యోధ హాస్పిటల్, ప్రధాన్ హాస్పిటల్ నందు స్కానింగ్ కేంద్రాలను పరిశీలించారు డిసెంబర్ జనవరి ఫిబ్రవరి నెలలో నిర్వహించిన గర్భవతుల స్కానింగ్ వివరాలను ఫామ్ ఎఫ్ రికార్డులను, స్కానింగ్ మిషన్ వివరాలను తనిఖీ చేశారు. స్కానింగ్ కోసం వచ్చిన గర్భవతులకు లింగనిర్ధారణ నిరోధక చట్టం గురించి అవగాహన కల్పించారు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే జైలు శిక్ష,పదివేల రూపాయల జరిమానా వేస్తామన్నారు. భూపాలపల్లి జిల్లాలో 9 స్కానింగ్ సెంటర్లు ఉండగా 5 సెంటర్లను నేడు తనిఖీ నిర్వహించడం జరిగినది మిగిలినవి రేపు నిర్వహిస్తామని తెలియజేసినారు. నిర్దేశించినటువంటి ఫార్మేట్ లో వీరి యొక్క డేటాను పొందుపరిచి ఆన్లైన్లో సబ్మిట్ చేయడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమములో డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ మధుసూదన్, గైనకాలజిస్ట్ డాక్టర్ కవిత, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, ఉమెన్ తాసిల్దార్ శ్వేత, ఉమెన్ పోలీస్ ఆఫీసర్ శ్రీలత, సఖి కన్సల్టెంట్ గాయత్రి, డాటా ఎంట్రీ ఆపరేటర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్దాల కల మామునూరు ఎయిర్ పోర్టు



హనుమకొండ, మార్చి 03 (తీన్మార్ న్యూస్): ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల దశాబ్దాల కల మామునూరు ఎయిర్ పోర్టు అని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండలోని డిసిసి భవన్ లో ఏర్పాటుచేసిన పత్రిక మీడియా మిత్రుల సమావేశంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మరికొద్ది రోజుల్లోనే వరంగల్ లో విమాన రాకపోకలు జరగనున్నాయని, విమాన రాకపోకలు ప్రారంభమైతే వరంగల్ కు మరిన్ని పరిశ్రమలు రానున్నాయని తెలిపారు. ఇప్పటికే కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో పరిశ్రమలు నడుస్తున్నాయని, కేంద్ర ప్రభుత్వం మామునూరు ఎయిర్పోర్ట్ కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో మరిన్ని పరిశ్రమలు రానున్నాయని తెలిపారు. 150 కిలోమీటర్ల పరిధిలో నిర్మించకూడదని షరతులు పెట్టిన జిఎంఆర్ సంస్థను ను ఒప్పించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్ ఓ సి తెప్పించారని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వల్లనే 10 సంవత్సరాలుగా మామునూరు ఎయిర్పోర్ట్ వెనుకబడిందని అన్నారు.

## మామునూరు ఎయిర్పోర్ట్ మంజూరు సంతోషదాయకం

### కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు

### విమానాశ్రయంతో స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

### ఎన్.హెచ్.ఆర్.సి. జిల్లా అధ్యక్షులు విసంపల్లి నగేష్



హనుమకొండ, మార్చి 03 (తీన్మార్ న్యూస్): మామునూరులో విమానాశ్రయ నిర్మాణాన్ని స్థానిక ప్రజలు స్వాగతిస్తున్నారని, పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేస్తున్నారని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) గ్రేటర్ వరంగల్ ప్రధాన కార్యదర్శి కోమాండ్ల శ్రీనివాస్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు విసంపల్లి నగేష్ అన్నారు. విమానాశ్రయానికి సంబంధించిన భూ సేకరణ పూర్తి చేసి అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించేందుకు మాస్టర్ ప్లాన్ ద్వారా ఎయిర్ పోర్ట్ పనులను పూర్తి చేయాలని వారు కోరారు. ఈ నిర్మాణ ప్రక్రియలో వరంగల్ స్థానిక ప్రజలకు అవకాశాలు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. విమానాశ్రయ నిర్మాణం తెలంగాణకు శిరోమణిగా ఉండాలని వారు అన్నారు. విమానాశ్రయం ఏర్పాటుతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో పారిశ్రామిక కారిడార్ ఏర్పడి విద్యా, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు నల్ల రవికిరణ్, ప్రధాన కార్యదర్శి సంగం రమేష్, ఉపాధ్యక్షులు కొమ్ముల దిలీప్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అరుణ, ఉపాధ్యక్షులు నరిగే ఓదెలు, హనుమకొండ మండల అధ్యక్షులు వంగాల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా అరికట్టుటకు నిరంతర పర్యవేక్షణ





### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మార్చి 03 (తీన్మార్ న్యూస్): ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు నిరంతర పర్యవేక్షణ జరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల వద్ద ఇసుక లభ్యత, అనుమతుల కొరకు ప్రతిపాదనలు ఇవ్వడం, నూతన రీచ్‌లు ఏర్పాటు, ఇసుక అక్రమ రవాణా నియంత్రణ వంటి అంశాలపై రెవెన్యూ, మైనింగ్, పంచాయతీ రాజ్, ఇరిగేషన్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు పటిష్టమైన పర్యవేక్షణ అవసరమని పేర్కొన్నారు. అనుమతులు లేని ఇసుక తవ్వకాలను కఠినంగా అరికట్టేందుకు రెవెన్యూ, పంచాయతి రాజ్, పోలీస్, రవాణా శాఖల అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, నిరంతరం తనిఖీలు జరిపించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రవాణా జరుగు ప్రాంతాలల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అక్రమ రవాణాను అరికట్టేందుకు తనిఖీలు విస్తృతంగా చేపట్టాలని తెలిపారు. అన్నారం, మేడిగడ్డ బ్యారేజీలలో ఉన్న ఇసుక లభ్యతపై ఇరిగేషన్ అధికారులు ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. నూతన ఇసుక రీచ్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని జిల్లా స్థాయి ఇసుక కమిటి సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.

అక్రమ రవాణా జరిగినట్లయితే వాహనాలను సీజ్ చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీ, మండల స్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి ఇసుక అక్రమంగా తరలిస్తే, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, మైనింగ్ ఎడి జయరాజు, టిజిఎండిసి పిఓ శ్రీకాంత్, డిపిఓ నారాయణ రావు, ఇరిగేషన్ ఈఈలు పరశురాం, యాదగిరి, తిరుపతి, ఆర్డిఓ రవి, అన్ని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## హాల్ టికెట్స్ ఇవ్వని కాలేజీలపైన చర్యలు తీసుకోవాలి



### ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్

హనుమకొండ కేయు, మార్చి 03 (తీన్మార్ న్యూస్): కాకతీయ యూనివర్సిటీలో ఎబీఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో సమావేశం జరుగగా ముఖ్యతిథిగా అంబేద్కర్ స్టూడెంట్ ఫెడరేషన్ ఎబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో ప్రైవేట్ జూనియర్ కాలేజీ యాజమాన్యలు విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వకుండా విద్యార్థులను ఫీజుల పేరుతో ఇబ్బంది పెడుతున్నారని మంద నరేష్ అన్నారు కనీస వసతులు లేకుండా ఎలాంటి పరిమిషన్ లేకుండా కాలేజీ లు నడుపుతూ విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేయిల రూపాయలు వసూల్ చేస్తున్న కానీ విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ జూనియర్ కాలేజీలా పైన చర్యలు తీసుకోకుండా కాలేజీలకు తొత్తుగా వ్యవహరించడం సిగ్గు చెటని మంద నరేష్ అన్నారు ఇంటర్ మీడియట్ పరీక్షలు ప్రారంభం అవుతున్న క్రమంలో జూనియర్ కాలేజీలు విద్యార్థులనుండి అధిక మొత్తంలో ఫీజులు కట్టాలని లేని పోనీ ఫీజులు వేసి విద్యార్థులను మొత్తం ఫీజు కడితేనే హెహల్ టికెట్స్ ఇస్తామని విద్యార్థులకు చెప్పడంతో విద్యార్థులు మానసికంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు ప్రైవేట్ జూనియర్ కాలేజీలో చదువుకుంటున్న విద్యార్థులకు హెహల్ టికెట్స్ ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తే ఊరుకోమని మంద నరేష్ హెచ్చరించారు విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వకపోతే కాలేజీలా ముందే ఎబీ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని మంద నరేష్ అన్నారు ఈ సమావేశంలో ఏబీఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ధార సురేష్ కెయూ ఏ బీఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి బండారి పృథ్వీ రాజ్ ఉపాధ్యక్షులు అర్షం చరణ్ సాయి తదితరులు పాల్గొన్నారు

## ఎక్సైజ్ పోలీస్ కార్యాలయంలో ఈ నెల 5న వాహనాల వేలం

పరకాల, మార్చి 03 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా ఎక్సైజ్ స్టేషన్ పరకాల నందు వివిధ నేరాల పై పట్టుబడిన వాహనాలను జిల్లా ప్రో. ఎక్సైజ్ అధికారి వరంగల్ రూరల్ ఆదేశాను ప్రకారం మార్చి 05న (బుధవారం) ఉదయం 11:00 గంటలకు ప్రో.ఎక్సైజ్ స్టేషన్ పరకాల నందు వేలం వేయబడునని సీఐ పీ. తాతాజీ తెలిపారు. ఈ నేపథ్యంలో కావున ఆసక్తి కలిగినవారు ప్రో. ఎక్సైజ్ స్టేషన్ పరకాల నందు వాహనం అప్ సెట్ ప్రైస్ పై 50 శాతం డిపాజిట్ గా చెల్లించి వేలం లో పాల్గొనవచ్చని అన్నారు.

## మార్చి 5 నుండి ఇంటర్ పరీక్షలు

### జిల్లాలో 32 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట, మార్చి 03 (తీన్మార్ న్యూస్): జిల్లాలో మార్చి 5 నుండి మార్చి 25 వరకు ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు ఇంటర్ మిడియేట్ వార్షిక పరీక్షలు జరుగుతాయని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఒక ప్రకటనలో తెలిపారు. సూర్యాపేటలో 13 పరీక్ష కేంద్రాలు, కోదాడలో 8, నడిగూడెం లో 2,హుజూర్నగర్ లో 2,మఠంపల్లి లో 1,నేరేడుచర్ల లో 1,తిరుమలగిరి లో 2,తుంగతుర్తి లో 2,ఆత్మకూరు (ఎస్ )మండలంలో 1 పరీక్ష కేంద్రం జిల్లాలో మొత్తం 32 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయటం జరిగిందని అన్నారు.విద్యార్థులు పరీక్ష కేంద్రాన్ని ఒక్క రోజు ముందుగానే చూసుకోవాలని అలాగే ప్రతిరోజూ పరీక్ష కేంద్రానికి ఒక్క గంట ముందుగానే చేరుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూచించారు.

## ఇంటర్ పరీక్షలకు పక్కాగా ఏర్పాట్లు

### విద్యార్థులు సకాలంలో హాజరు కావాలి

### కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్స్ మూసి వేయాలి

### పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు జిల్లా, మార్చి 03 (తీన్మార్ న్యూస్): ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమావేశమై పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి నెల 5వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. ఇంటర్ పరీక్షలకు 3793 మంది విద్యార్థులు హాజరు కానుండగా, 10 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. పరీక్షలను సాఫీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు పరీక్షల సమయాలకు అనుగుణంగా రవాణా సదుపాయం అందుబాటులో ఉండేలా బస్సులు నడిపించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని ట్రాన్స్ కో అధికారుల కు సూచించారు. నిర్ణీత సమయానికి సకాలంలో ప్రశ్నపత్రాలు కేంద్రాలకు చేర్చాలన్నారు. పరీక్షలు ప్రారంభం అయ్యే సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయించబడిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని హితవు పలికారు. ఎలాంటి లోటుపాట్లను తావులేకుండా పరీక్షలను సజావుగా కొనసాగేలా సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు.

పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి వేయించాలని, 144 సెక్షన్ అమలు చేయాలని, తగిన సంఖ్యలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి అందుబాటులో ఉంచాలని, పరిశుభ్రమైన వాతావరణం నెలకొనెలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలను ఎగ్జామ్ సెంటర్లలో నియమిస్తూ, ఫస్ట్ ఎయిడ్ కిట్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించి, కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని, ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా ఆయా శాఖల అధికారులు అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి చంద్రకళ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన డిఐఈఓ



ఆత్మకూర్ మార్చి 03 తీన్మార్ న్యూస్:- ఇంటర్మీడియట్ 2025 మార్చ్ 5వ తేదీ నుండి జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని వనపర్తి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఏ అంజయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆకస్మిక తనిఖీ చేశారు. అక్కడి పరీక్ష కేంద్రాన్ని తనకే చేశారు కళాశాల రికార్డులను పరిశీలించారు. పరీక్ష కేంద్రాల వద్ద పకడ్బందీగా చర్యలు చేపట్టాలని స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ కు సూచించారు. అనంతరం విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షలో మంచి ఫలితాలు సాధించాలని డి ఐ ఈ ఓ విద్యార్థులకు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో డిసి మెంబర్ నరేంద్ర కుమార్ రాజశేఖర్ డి ఐ ఈ ఓ సూపర్డెంట్ నరేష్ కళాశాల ప్రిన్సిపల్ భాగ్య వర్ధన్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉద్యోగులకు క్రీడలు

### జిల్లాలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు తప్పక పాల్గొనాలి

### జిల్లా సంక్షేమాధికారి కే. శిరీష



ములుగు జిల్లా, మార్చి 03 (తీన్మార్ న్యూస్): ఈ నెల అనగా మార్చి 8 వ తారీఖున అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ దివాకర ఐఏఎస్ ప్రత్యేక అనుమతితో మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ శాఖల సమన్వయంతో మన జిల్లాలోని అన్ని శాఖల్లో పని చేస్తున్న మహిళా సిబ్బందికి మార్చి 5, 6 వ తేదీల్లో ఉదయం 10:00 గం. ల నుండి సాయంత్రం 05.00 గం. ల వరకు మహిళా క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా సంక్షేమాధికారి కే. శిరీష తెలిపారు. జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో నిర్వహించే ఈ క్రీడలలో భాగంగా షటిల్, టెన్నికాయిట్, లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్, టగ్ ఆఫ్ వార్, స్కిప్పింగ్, అంత్యాక్షరి, క్యారమ్స్, చెస్, సింగింగ్ వంటి వివిధ ఇండోర్ మరియు ఔట్ డోర్ క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కావున ములుగు జిల్లాలోని వివిధ శాఖలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులందరూ ఈ క్రీడల్లో అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని ఇట్టి క్రీడా కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

## మోగనున్న మరో ఎన్నికల నగారా

మొదటి పేజీ తరువాయి



తెలంగాణ బ్యూరో, మార్చ్ 03 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో మరో ఎన్నికల సమరానికి నగారా మోగింది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల ఎన్నిక కోసం నోటిఫికేషన్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఎమ్మెల్సీలు మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, శేరి సుభాష్‌రెడ్డి, ఎగ్గె మల్లేశం, మీర్జా రియాజుల్ హాసన్‌ల పదవీ కాలం ఈ నెల 29తో ముగియనున్నది. ఈ ఐదుగురి స్థానంలో కొత్త వారిని ఎన్నుకునేందుకు సోమవారం నుంచి ఈ నెల 10వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. 11న నామినేషన్ల పరిశీలన, 13న నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుంది.

# ఉపాధి హామీ పనులను గడువులోగా పూర్తి చేయాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఉపాధి హామీ పనులు, పురోగతిపై అధికారులతో సమీక్ష





హనుమకొండ జిల్లా, మార్చి 03 (తీన్మార్ న్యూస్): ఉపాధి హామీ పనులకు సంబంధించి మండలాలకు నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు, వాటి పురోగతి, నిర్దేశిత లక్ష్యం పూర్తి చేయడంపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ మార్చి నాటికల్లా మంజూరైన పనులు, ఇప్పటి వరకూ చేపట్టిన పనులు, పనులకు సంబంధించిన ప్రణాళిక, ఇతర అభివృద్ధి పనులపై కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. జిల్లాలోని మండలాలలో ఉపాధి హామీ పనులకు సంబంధించిన పనుల శాతాన్ని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను జిల్లా కలెక్టర్ కు వివరించారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనుల పురోగతిని ఎస్ఈ శంకరయ్య కలెక్టర్ కు నివేదించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ అన్ని మండలాల్లో ఉపాధి హామీ పనులను నిర్దేశిత లక్ష్యాన్ని చేరే విధంగా గడువులోగా పూర్తిచేసే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. ఉపాధి హామీ పనులలో కూలీల భాగస్వామ్యం పెంచాలని, అదే విధంగా నిర్దేశిత లక్ష్యం సాధించి ఉపాధి హామీ పథకానికి సంబంధించి మెటీరియల్ ను సద్వినియోగం చేసుకునే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా పనులను పూర్తి చేయాలన్నారు. గ్రామపంచాయతీల వారిగా పురోగతిలో ఉన్న ఉపాధి పనులు, ఇతర అభివృద్ధి పనులను పూర్తిచేసే విధంగా సంబంధిత మండలాల ఎంపీడీవోలు చర్యలు చేపట్టాలన్నారు. ఉపాధి పనులకు సంబంధించిన పనులు, బిల్లుల చెల్లింపుల వివరాల రోజువారీ నివేదికను ఎంపీడీవోలు సమర్పించాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన గ్రామపంచాయతీ కార్యాలయాల భవనాల నిర్మాణ పనులు, సిసి రోడ్లు, అంగన్వాడి భవనాల నిర్మాణ పనులను త్వరగా పూర్తయ్యేటట్టు చర్యలు చేపట్టాలన్నారు. నిర్దేశిత గడువు తక్కువగా ఉన్నందున ప్రతిరోజు పనులలో పురోగతి ఉండాలన్నారు. ఈ సమావేశంలో అదనపు డీఆర్డీవో శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ డీఈ శ్రీనివాసరావు, ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా న్యాయమూర్తులకు ఆటల పోటీలు





హనుమకొండ జిల్లా, మార్చి 03 (తీన్మార్ న్యూస్): మార్చ్ 8 మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ ఆధ్వర్యంలో మహిళా న్యాయ మూర్తులకు నిర్వహిస్తున్న ఆటలలో భాగంగా సోమవారం మహిళా న్యాయమూర్తులకు షటిల్ మరియు క్యారమ్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో వరంగల్, హనుమకొండ జిల్లాల మహిళా న్యాయమూర్తులు క్షమా దేశ్పాండే, ఉషా క్రాంతి, రితికా, చందన, ప్రియాంక, హారిక, మహ్మద్ ఫారిహ అహ్మద్, శ్రావణ స్వాతి తదితరులు క్యారమ్స్, షటిల్ పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మార్చి 03 (తీన్మార్ న్యూస్): ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాస్థాయిలో పెండింగ్లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన పురోగతిపై అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదన కలెక్టర్ విద్యాచందన మరియు పంచాయతీ, నీటిపారుదల, టౌన్ ప్లానింగ్ మరియు రెవెన్యూ శాఖ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలని అన్నారు. పంచాయతీ రెవెన్యూ మరియు నీటిపారుదల శాఖ అధికారులు బృందాలుగా ఏర్పడి క్షేత్రస్థాయిలో పరిశీలన ప్రక్రియ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. 50 దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని వివిధ గ్రామాల్లో తక్కువ సంఖ్యలో పెండింగ్ లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను మూడు రోజుల్లో పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. అశ్వరావుపేట మున్సిపాలిటీగా రూపాంతరం చెందినందున మున్సిపాలిటీలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి కావలసిన లాగిన్ లను త్వరితగతిన వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట అదనపు లాగిన్ల ద్వారా అధికారులు సమన్వయంతో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన వారం రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



జనగామ జిల్లా, మార్చి 03 (తీన్మార్ న్యూస్): ఈనెల 5వ తేదీ నుండి నిర్వహించే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారి జితేందర్ రెడ్డి తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించే పరీక్షలకు ప్రథమ సంవత్సర విద్యార్థులు 4251 మంది ద్వితీయ సంవత్సర విద్యార్థులు 4694 మంది మొత్తంగా 8945 మంది పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. విద్యార్థుల కొరకు మొత్తం 17 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అన్ని పరీక్షా కేంద్రాలలో సీనియర్ పర్యవేక్షకులు, శాఖ అధికారులు విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు అదేవిధంగా సిట్టింగ్స్ స్క్వాడ్ కూడా నియమించమన్నారు. విద్యార్థులు పరీక్ష సమయానికి అరగంట ముందుగానే అనగా ఉదయం ఎనిమిదిన్నర గంటలకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం ఆయా సమయాల్లో ఆర్టీసీ బస్సులు ఏర్పాటు, పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం, వైద్య శిబిరం ఏర్పాటు వంటివి చేపట్టడం జరిగిందన్నారు. విద్యార్థులు తమ హాల్ టికెట్లను బిఐఈ లింకు ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చు అన్నారు. పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, సెల్ ఫోన్లు గాని ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు గాని పరీక్ష కేంద్రాలలోకి అనుమతించబోమని స్పష్టం చేశారు. పరీక్ష సమయాల్లో 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని, పరిసరాల్లోని జిరాక్స్ సెంటర్లను మూసి వేయించడం జరుగుతుందన్నారు. పరీక్షలు వ్రాసే విద్యార్థులకు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాసే విధంగా అన్ని విధాల ఏర్పాట్లు చేపట్టామన్నారు.

## సాగునీటి నిర్వహణ సమర్ధవంతంగా చేపడతాం

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



జనగామ జిల్లా, మార్చి 03 (తీన్మార్ న్యూస్): సాగునీటి నిర్వహణ సమర్ధవంతంగా చేపడతామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. సోమవారం , హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నతాధికారులతో కలిసి పాల్గొని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సాగునీరు, రెసిడెన్షియల్ స్కూల్స్ పనితీరు, సంబంధిత అంశాలపై జిల్లా కలెక్టర్ లతో సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జనగామ కలెక్టర్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ సాగునీటి కొరత రాకుండా చర్యలు తీసుకుంటామని, రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్వహణ సమర్ధవంతంగా చేపడుతున్నామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ సాగునీరు నిర్వహణ రెసిడెన్షియల్ హాస్టల్స్ పనితీరు సమర్ధవంతంగా నిర్వహిస్తూ, ప్లాస్టిక్ ను నిరోధించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ వాట్సాఫ్ గ్రూప్ ద్వారా సాగునీటి నిర్వహణ తీరు ఎప్పటికప్పుడు తెలపాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో నీటిపారుదల శాఖ అధికారి సుధీర్, విద్యుత్ శాఖ అధికారి వేణుమాధవ్, వ్యవసాయ శాఖ అధికారి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ జిల్లా, మార్చి 03 (తీన్మార్ న్యూస్): సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదన కలెక్టర్ జి సంధ్యారాణిలతో పాటు పాల్గొని ప్రజల సమస్యల పైన వచ్చినహా ఫిర్యాదులను స్వీకరించి సత్వరమే పరిష్కరించాలనిహాంబంధిత శాఖల అధికారులను ఆదేశించడమైనది. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలోహా మొత్తం దరఖాస్తులు (88) రాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలనిహారంబంధితహాధికారులను ఆదేశించారు. ఎక్కువగా భూ సంబంధిత సమస్యల పై 23 దరఖాస్తులు కలెక్టరేట్ సూపర్డెంట్ 15, జిల్లా వ్యవసాయ శాఖ 11, జిడబ్ల్యూ ఎం 2, డిసి ఎస్ఓ 5 దరఖాస్తులు వచ్చాయని,మిగతావి వివిధ శాఖలకు సంబంధించిన సమస్యల పైన దరఖాస్తులు వచ్చాయని అన్నారు. ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని, పరిష్కరించలేని దరఖాస్తులను ఎందుకు పరిష్కరించలేదో దరఖాస్తుదారునికి తెలియజేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. లేని ఎడల వచ్చిన దరఖాస్తు మళ్లీ మళ్లీ వచ్చే అవకాశం ఉన్నందున జిల్లా అధికారులు గ్రీవెన్స్ పోర్టల్ లో ఉన్న వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించవలసిందిగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి ఉమారాణి లు,డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, డిసిఓ నీరజ, డిపిఓ కల్పన వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్ సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గొత్తికోయ గూడెంలో వైద్య శిబిరం





### వేసవిలో తగు జాగ్రత్తలు పాటించాలి

### డాక్టర్ చీర్ల శ్రీకాంత్

వెంకటాపూర్, మార్చి 03 (తీన్మార్ న్యూస్): అడవి ప్రాంతంలో నివసిస్తున్న గొత్తి కోయలు వేసవికాలంలో తగు జాగ్రత్తలు పాటించాలని వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి చీర్ల శ్రీకాంత్ అన్నారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం కేంద్రం శివారు అడవి ప్రాంతంలో ఎనిమిది కిలోమీటర్ల దూరంలో నివసిస్తున్న గొత్తి కోయ గూడెంలో సోమవారం స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చీర్ల శ్రీకాంత్ వైద్య సిబ్బందితో కలిసి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గూడెంలో నివాసం ఉంటున్న వారందరిని పరీక్షించి అవసరమైన 45 మందికి రక్త పరీక్షలు చేసి మందులను అందజేశారు. గర్భిణీలు, చిన్న పిల్లలకు అవసరమైన టీకాలను వేశారు. గూడెంలో దోమలు నిల్వ ఉండకుండా దోమల మందులు పిచికారి చేయించారు. అనంతరం డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ అడవి ప్రాంతంలో దోమల బెడద ఎక్కువగా ఉంటుందని వాటి ద్వారా మలేరియా, డెంగ్యూ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడే అవకాశం ఉందన్నారు. వేసవిలో డయేరియా ఎక్కువగా ఉంటుందని దానిని నివారించేందుకు కాచి వడపోసిన నీటిని తాగాలని సూచించారు. ఎవరికైనా అనారోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే ఆరోగ్య కార్యకర్తను,గాని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించి వైద్య సహాయం పొందాలన్నారు.

అనంతరం వై ఆర్ జి కేర్ స్వచ్ఛంద సేవా సంస్థ సూపర్వైజర్ రజిని, లింక్ వర్కర్ స్వప్న హెచ్ఐవి ఎయిడ్స్ పై గొత్తి కోయలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి నవీన్, సిహెచ్ఓ దుర్గారావు, ఏఎన్ఎం లు అనురాధ స్వప్న, ఆశా కార్యకర్తలు సరోజన, మాధవి, సౌజన్య, ఇందిర, కవిత, సంపూర్ణ, శోభ, పాల్గొన్నారు.



## ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మార్చి 03 (తీన్మార్ న్యూస్): సోమవారం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా సోమవారం ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపర్డెంట్ ధారా ప్రసాద్, తాసిల్దార్ పుల్లయ్య, ఎన్నికల మాస్టర్ ట్రైనర్ పూసపాటి సాయి కృష్ణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో విద్యార్థులకు ఉచితంగా మెటీరియల్స్ పంపిణి

### అధ్యాపకులు ఏ కురుమూర్తిని అభినందించిన జిల్లా డిఐఈఓ





ఆత్మకూర్ మార్చ్ 03 తీన్మార్ న్యూస్:- వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంగ్లీష్ అధ్యాపకులుగా ఏ కురుమూర్తి విధులు నిర్వహిస్తున్నారు. ఈయన తన సొంత ఖర్చులతో కళాశాల విద్యార్థులకు ఉచితంగా తన సొంత ఖర్చులతో విద్యార్థులు భవిష్యత్తులో మంచిగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని లక్ష్యంతో కళాశాలలోని అకాడమిక్ బెస్ట్ పెర్ఫార్మెన్స్ కనబడుచిన విద్యార్థులకు ఎంసెట్ మరియు టిటిసి స్టడీ మెటీరియల్స్ ను డిఐఈఓ ఏ అంజయ్య మరియు కళాశాల ప్రిన్సిపాల్ భాగ్య వర్ధన్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. తన సొంత ఖర్చులతో విద్యార్థుల భవిష్యత్తు కోసం స్టడీ మెటీరియల్స్ పంపిన చేసిన ఇంగ్లీష్ అధ్యాపకులు ఏ కురుమూర్తిని డి ఐ ఈ ఓ అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు విద్యార్థులు నాన్ టీచింగ్ స్టాప్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ కోర్టు ఆదేశాలపై బాంబే హైకోర్టుకు సెబీ మాజీ చీఫ్



**ముంబయి :** అవినీతి నిరోధక శాఖ ప్రత్యేక న్యాయస్థానం ఆదేశాలపై సెబీ మాజీ చీఫ్ మాధవి పురీ బచ్.. బాంబే హైకోర్టును ఆశ్రయించారు. బచ్‌తో పాటు బీఎస్ఈ ఎండీ, సీఈఓ సుందరరామన్ రామమూర్తి, పబ్లిక్ ఇంట్రెస్ట్ డైరెక్టర్ ప్రమోద్ అగర్వాల్, సెబీ పూర్తికాల సభ్యులు అశ్వనీ భాటియా, అనంత్ నారాయణ్, కమలేశ్ చంద్ర వర్ష్ణేలపై ఎఫ్ఐఆర్ నమోదుచేయాలని ఏసీబీ కోర్టు ఆదేశించిన నేపథ్యంలో ఆ ఆదేశాలను కొట్టి వేయాలంటూ వారు అత్యవసర విచారణను కోరారు. దీనిపై జస్టిస్ ఎస్‌జీ డిగే నేతృత్వంలోని సింగిల్ బెంచ్ మంగళవారం విచారణ జరపనుంది. అప్పటి వరకు ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానం ఆదేశాలు అమలుచేయొద్దని ఆదేశించారు. సెబీ మాజీ చీఫ్, సెబీ డైరెక్టర్లైన అశ్వినీ భాటియా, అనంత్ నారాయణ జి, కమలేశ్ చంద్ర వర్ష్ణే తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా హాజరయ్యారు. బీఎస్ఈ ఎండీ, సీఈఓ సుందరరామన్‌మూర్తి, మాజీ ఛైర్మన్ పబ్లిక్ ఇంట్రెస్ట్ డైరెక్టర్ ప్రమోద్ అగర్వాల్ తరఫున సీనియర్ న్యాయవాది అమిత్ దేశాయ్ హాజరయ్యారు. స్టాక్ మార్కెట్‌లో అవకతవకలు, నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి, మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ మాజీ ఛైర్‌పర్సన్ మాధవి పురి బచ్‌తో పాటు అయిదుగురు ఉన్నతాధికారులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ముంబయిలోని ప్రత్యేక ఏసీబీ న్యాయస్థానం న్యాయమూర్తి ఏక్‌నాథ్‌రావు బంగర్ ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఆయా అంశాల్లో నియంత్రణాపరమైన లోపాలు చోటుచేసుకున్నాయని, కుట్ర జరిగిందనేందుకు ప్రాథమిక సాక్ష్యాలు ఉన్నందున.. పారదర్శక, నిష్పాక్షిక విచారణ అవసరమని భావిస్తున్నట్లు న్యాయమూర్తి పేర్కొన్నారు. 1994లో బీఎస్ఈలో 'కాల్స్ రిఫైనరీస్ లిమిటెడ్' కంపెనీ షేరు నమోదుకు అనుమతులు ఇవ్వడంలో, పెద్దఎత్తున ఆర్థిక మోసం, నియంత్రణ నిబంధనల ఉల్లంఘన, అవినీతి జరిగిందని ఆరోపిస్తూ థానేకు చెందిన విలేకరి సపన్ శ్రీవాస్తవ దాఖలు చేసిన పిటిషన్‌పై ఏసీబీ కోర్టు న్యాయమూర్తి బంగర్ తాజా ఉత్తర్వులు జారీ చేశారు.

## పోలీసులు ఇప్పుడైనా వాక్ స్వాతంత్ర్యాన్ని అర్థం చేసుకోవాలి : సుప్రీం కోర్టు



**న్యూఢిల్లీ :** భావప్రకటనా స్వేచ్ఛకు సంబంధించి సుప్రీం కోర్టు మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అయ్యిందని, పోలీసులు కనీసం ఇప్పుడైనా వాక్ స్వాతంత్ర్యం, భావప్రకటనా స్వేచ్ఛను అర్థం చేసుకోవాలని వ్యాఖ్యానించింది. రెచ్చగొట్టే పాటను షేర్ చేశారనే ఆరోపణలపై నమోదైన కేసును కొట్టేయాలని కోరుతూ కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్‌గఢీ దాఖలు చేసిన పిటిషన్ విచారణ సందర్భంగా ఈ విధంగా స్పందించింది. ఈ కేసు తీర్పును రిజర్వ్ చేసింది. గుజరాత్ జామ్‌నగర్‌లో ఇటీవల జరిగిన ఓ సామూహిక వివాహాల కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్‌గఢీ పాల్గొన్నారు. అనంతరం ఓ పద్యంతో కూడిన వీడియోను తన సామాజిక మాధ్యమ ఖాతాలో షేర్ చేయడం వివాదాస్పదమైంది. ఆ పాట ప్రజలను రెచ్చగొట్టేలా ఉందని పేర్కొంటూ జనవరి 3న ఎంపీపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ కాంగ్రెస్ ఎంపీ తొలుత గుజరాత్ హైకోర్టును ఆశ్రయించినప్పటికీ.. అక్కడ ఆయనకు ఊరట లభించలేదు. దీంతో ప్రతాప్‌గఢీ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1) కింద భావప్రకటనా స్వేచ్ఛ, ప్రాథమిక హక్కు పరిరక్షణ ప్రాముఖ్యతను మరోసారి వివరించింది. అది కేవలం పద్యం మాత్రమేనని, అనువాదంలో కొంత సమస్య ఏర్పడి ఉండవచ్చని అభిప్రాయపడింది. ఎఫ్ఐఆర్ నమోదు చేసే ముందు పోలీసులు కొంత సున్నితత్వాన్ని ప్రదర్శించాలని పేర్కొంది. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75ఏళ్లు అవుతుండగా.. కనీసం ఇప్పటికైనా భావప్రకటనా స్వేచ్ఛ గురించి పోలీసులు అర్థం చేసుకోవాలని వ్యాఖ్యానించింది. వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వులో ఉంచింది.



## మీరు మాట్లాడేది మనుషుల గురించేనా..?

### పని గంటలపై అఖిలేశ్ యాదవ్ కీలక వ్యాఖ్యలు

**లక్నో :** ఉద్యోగుల పనిగంటల పై దిగ్గజ పారిశ్రామికవేత్తలు తమ అభిప్రాయాలు వ్యక్తంచేస్తున్నారు. ఈ అంశంపై ఇప్పుడు పెద్ద చర్చ జరుగుతోంది. దీనిపై తాజాగా ఎస్పీ అధినేత, యూపీ మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ స్పందించారు. "ఉద్యోగులు వారానికి 90 గంటలు పనిచేయాలని సలహా ఇస్తున్నవారు.. మనుషుల గురించి కాకుండా రోబోల గురించి మాట్లాడటం లేదుకదా. ఎందుకంటే, మనుషులైతే.. భావోద్వేగాలతో మెలగాలని, కుటుంబంతో కలిసి జీవించాలని అనుకుంటారు. ఎవరో కొద్దిమందికి కాకుండా దేశప్రజలందరికీ లబ్ధి చేకూర్చేదే నిజమైన ఆర్థిక పురోగతి. పనిలో నాణ్యత ముఖ్యం. ఉన్నతహోదాలో కూర్చున్న వ్యక్తులు.. యువత చేసే హార్డ్‌వర్క్ నుంచి గరిష్ఠ ప్రయోజనం పొందుతున్నారన్నది నిజం. అందుకే వారానికి 90 గంటలు పనిచేయాలంటూ ఆచరణకు వీలుకాని సలహాలు ఇస్తుంటారు. ఆర్థిక పురోగతి వల్ల కొందరికే లాభం కలిగితే.. ఆర్థిక వ్యవస్థ 30 ట్రిలియన్లు లేక 100 ట్రిలియన్లకు చేరడం వల్ల సామాన్యుల జీవితాల్లో వచ్చే తేడా ఏముంటుంది..? ఆర్థిక ప్రయోజనాలు అందరికీ అందడమే నిజమైన ఆర్థిక న్యాయం. ఈ ప్రభుత్వ హయాంలో అది సాధ్యంకాదు" అని ఎక్స్ వేదికగా భాజపా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. అభివృద్ధి చెందిన దేశాల సరసన భారత్ చేరాలంటే దేశ యువత వారానికి 70 గంటల చొప్పున పని చేయాలంటూ ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి చేసిన వ్యాఖ్యలు పెద్ద చర్చకు దారితీసిన సంగతి తెలిసిందే. ఉద్యోగులు వారానికి 90 గంటలు పనిచేయాలని, ఇంట్లో కూర్చొని ఎంతకాలం అలా భార్యను చూస్తూ ఉండిపోతారని ఎల్ అండ్ టీ ఛైర్మన్ ఎస్.ఎన్.సుబ్రహ్మణ్యన్ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. తాజాగా నీతిఆయోగ్ మాజీ సీఈఓ అమితాబ్ కాంత్ వారానికి 80 లేక 90 గంటలైనా సరే భారతీయులు కష్టపడి పనిచేయాలన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ నాలుగు ట్రిలియన్ల నుంచి 30 ట్రిలియన్లకు మారాలంటే.. వినోదమో, సినీ తారల అభిప్రాయాలను అనుసరించడం వలనో సాధ్యంకాదని పేర్కొన్నారు. కష్టపడి పనిచేయకపోవడం గురించి మాట్లాడటం ఇప్పుడు ఫ్యాషన్‌గా మారిందని వ్యాఖ్యలు చేశారు.

# టారిఫ్‌ల ఆందోళన వేళ

### గోయల్ ఆకస్మిక అమెరికా పర్యటన



**న్యూఢిల్లీ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై పరస్పర సుంకాలు విధిస్తామని ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ సోమవారం తన కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసుకొని ఆకస్మికంగా అమెరికాకు బయలుదేరారు. మే 8 వరకు ఆయన అక్కడే ఉండి యూఎస్ అధికారులతో అత్యవసర వాణిజ్య చర్చలు జరిపే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాగా ఆయన ఆకస్మిక అమెరికా పర్యటనపై పూర్తి వివరాలను కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ వెల్లడించలేదు. ప్రతిపాదిత సుంకాల గురించి అగ్రదేశాన్ని స్పష్టత కోరడం, వాటివల్ల దేశంపై పడే ప్రభావాన్ని అంచనా వేయడం వంటి విషయాలతో సహా సుంకాల తగ్గింపు, ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మెరుగుపరచడానికి రూపొందించిన వాణిజ్య ఒప్పందంపై చర్చలు వంటి వాటిపై కేంద్రమంత్రి దృష్టిపెట్టినట్లు అధికారిక వర్గాలు పేర్కొంటున్నాయి. "భారత్ ఆటోమొబైల్స్, రసాయనాలు వంటి పారిశ్రామిక వస్తువులపై సుంకాలను తగ్గించడానికి అగ్రదేశంతో చర్చలు జరపడానికి సిద్ధంగా ఉంది. అయితే వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలను తగ్గించాలని అమెరికా చేస్తున్న ఒత్తిడికి ఏమాత్రం లొంగేందుకు సిద్ధంగా లేదు. ఎందుకంటే వ్యవసాయ ఉత్పత్తులపై భారత్ సుంకాలను తగ్గిస్తే దేశంలోని రైతులపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉన్నట్లు పలు నివేదికలు పేర్కొంటున్నాయి" అని అధికారిక వర్గాలు వెల్లడించాయి. కాగా ఇరుదేశాల మధ్య వాణిజ్య ఉద్రిక్తతలను తగ్గించడానికి భారత్ ఇప్పటికే పలు చర్యలు చేపట్టింది. హై-ఎండ్ మోటార్ సైకిళ్లపై సుంకాలు 50 శాతం నుంచి 30 శాతానికి తగ్గించింది. బోర్బన్ విస్కీ టారిఫ్‌లను 150 శాతం నుంచి 100 శాతానికి తగ్గించింది. ఇతర టారిఫ్‌లను సమీక్షిస్తామని, ఇంధన దిగుమతులను పెంచడానికి చర్యలు తీసుకుంటామని కేంద్రం తెలిపింది. అమెరికా నుంచి మరిన్ని రక్షణ పరికరాలు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చింది. అమెరికా భారత్‌పై విధించే పరస్పర టారిఫ్‌ల వల్ల భారతదేశానికి సంవత్సరానికి 7 బిలియన్ డాలర్ల వరకు నష్టం వాటిల్లుతుందని బ్లూమ్‌బెర్గ్ నివేదిక సైతం వెల్లడించింది. ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల అమెరికా పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. ఇందులోభాగంగా ఇరు దేశాధినేతలు దౌత్య, వాణిజ్య, రక్షణ సంబంధాలపై చర్చలు జరిపారు. ఈనేపథ్యంలో ట్రంప్ మాట్లాడుతూ.. టారిఫ్‌ల విషయంలో ఎవరికీ మినహాయింపు లేదని ప్రధాని నరేంద్రమోదీతో స్వయంగా చెప్పినట్లు పేర్కొన్నారు. అమెరికా నుంచి చేసుకొనే దిగుమతులపై భారత్ అత్యధిక పన్నులు వేస్తోందని, ఇకపై తామూ అదేరీతిలో వ్యవహరిస్తామని తేల్చిచెప్పారు.

## రష్యాకు వ్యతిరేకంగా సైబర్ సమరం ఆపండి

### అమెరికా రక్షణశాఖ ఆదేశాలు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి రష్యాకు అనుకూల వైఖరిని ప్రదర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో రక్షణమంత్రి పీట్ హెగ్సెత్ కీలక ఆదేశాలు జారీ చేశారు. రష్యాకు వ్యతిరేకంగా చేపడుతోన్న సైబర్ కార్యకలాపాలన్నీ నిలిపివేయాలని ఆదేశాలు ఇచ్చారు. అయితే ఈ నిలిపివేత ఎంతకాలం కొనసాగుతుందన్న దానిపై మాత్రం స్పష్టత లేదు. ఈమేరకు స్థానిక మీడియాలో కథనాలు వచ్చాయి. అధికారంలోకి వచ్చీరాగానే.. మూడేళ్లుగా యుద్ధం చేస్తున్న ఉక్రెయిన్-రష్యా మధ్య మధ్యవర్తిగా ట్రంప్ వ్యవహరిస్తున్నారు. ఈక్రమంలో పుతిన్‌ను పొగుడుతూ, జెలెన్‌స్కీ చర్యలను నిందిస్తూ మధ్యవర్తిత్వాన్ని నెరుపుతున్నారు. ఇటీవల ఉక్రెయిన్ అధినేత జెలెన్‌స్కీతో మీడియా ఎదుటే వాగ్వాదానికి దిగడం యావత్ ప్రపంచాన్ని నివ్వెరపర్చిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో తాజాగా ఓ కథనం వెలువడింది. రష్యా విషయంలో అమెరికా అనుసరిస్తోన్న విధానాలను ట్రంప్ యంత్రాంగం పునఃసమీక్షిస్తోంది. అయితే తాజా రిపోర్ట్‌పై స్పందించేందుకు పెంటగాన్ నిరాకరించింది. సైబర్ ఇంటెలిజెన్స్‌లోని ముఖ్యమైన సమాచారాన్ని తాము బహిరంగంగా పంచుకోలేమని తెలిపింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అధ్యక్ష కార్యాలయంలోకి అడుగుపెట్టిన ఐదు వారాల్లోనే భౌగోళిక రాజకీయ పరిస్థితులు మారిపోయాయి. రష్యా అధినేత పుతిన్‌తో ఫిబ్రవరి 12న ఫోన్‌కాల్‌లో మాట్లాడారు. ఆ తర్వాత 18వ తేదీన సౌదీ అరేబియాలో అత్యున్నత స్థాయి దౌత్యవేత్తలు, మంత్రులు భేటీ అయ్యారు. సంబంధాలను మెరుగుపర్చుకొనేందుకు రెండు దేశాలు ముందుకు అడుగులు వేస్తున్నాయి. ఈక్రమంలో సౌదీ తర్వాత తుర్కియేలోని అమెరికా రాయబార కార్యాలయం అందుకు వేదికైంది. వాషింగ్టన్, మాస్కోలోని దౌత్య కార్యాలయాల్లో ఉన్న వివాదాలను ఈసందర్భంగా చర్చించుకొన్నారు. మూడేళ్ల క్రితం ఉక్రెయిన్ యుద్ధం మొదలైనప్పటినుంచి ఆంక్షలతో రెండు దేశాల మధ్య నిలిచిపోయిన విమాన సర్వీసులను పునరుద్ధరించాలని రష్యా ప్రతిపాదించింది. మునుపటి అమెరికా పాలకుల మూసశైలితో పోలిస్తే ట్రంప్ ఆయా అంశాలపై చూపిస్తున్న వాస్తవిక ధోరణి బాగుందని పుతిన్ ఈ సందర్భంగా కొనియాడారు. కొత్త యంత్రాంగంతో చర్చలు సరికొత్త ఆశల్ని రేకెత్తిస్తున్నాయన్నారు. సంబంధాలు పునరుద్ధరించుకొని, క్రమక్రమంగా సమస్యల్ని పరిష్కరించుకుంటామని ఆశాభావం వ్యక్తంచేశారు.

## 'అర్జెంట్‌గా పిల్లల్ని కనండి'

### తమిళ ప్రజలకు సీఎం స్టాలిన్ విజ్ఞప్తి




**చెన్నై:** లోక్‌సభ నియోజకవర్గ పునర్విభజన విషయంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ గత కొంతకాలంగా కేంద్రంపై విమర్శలు గుప్పిస్తోన్న సంగతి తెలిసిందే. జనాభా ప్రాతిపదికన మాత్రమే నియోజకవర్గాలను నిర్ణయిస్తే.. రాష్ట్రంలో లోక్‌సభ స్థానాలు తగ్గుతాయని ఆయన ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ అంశంపై తాజాగా మరోసారి స్పందించిన స్టాలిన్.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పునర్విభజనతో నష్టం జరగకుండా ఉండాలంటే కొత్తగా పెళ్లయిన జంటలు అత్యవసరంగా పిల్లల్ని కనాలని కోరారు. నాగపట్నంలోని ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ స్టాలిన్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. "నవ దంపతులు సంతానం విషయంలో కొంత సమయం తీసుకోవాలని గతంలో నేనే చెప్పా. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితులు మారాయి. నియోజకవర్గాల పునర్విభజన కోసం కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోన్న వేళ ఇప్పుడలా చెప్పలేను. అంతకుముందు మేం కుటుంబనియంత్రణపై దృష్టిసారించాం. కానీ ఇప్పుడు జనాభా పెంచుకోక తప్పని పరిస్థితుల్లోకి నెట్టివేయబడ్డాం. అందుకే నేను కోరుకునేది ఒక్కటే. కొత్తగా పెళ్లయిన దంపతులు త్వరగా పిల్లలను కనండి. వారికి మంచి తమిళ్ పేర్లు పెట్టండి" అని సీఎం రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల కొళత్తూర్‌లోని ఓ వివాహ వేడుకలోనూ స్టాలిన్ ఇదేతరహా వ్యాఖ్యలు చేశారు. "పరిమితంగా పిల్లలను కని సంపదతో జీవించాలనే ఉద్దేశంతో కుటుంబ నియంత్రణ ప్రచారాన్ని చేపట్టాం. కానీ, దీని కారణంగా రానున్న కాలంలో నియోజకవర్గాల పునర్విభజన జరిగినప్పుడు లోక్‌సభ స్థానాలు తగ్గే పరిస్థితి ఏర్పడింది" అని వ్యాఖ్యానించారు. మరోవైపు, ఈ అంశంపై చర్చించేందుకు ఈనెల 5న సీఎం అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చారు. ఇందులో పాల్గొనాలంటూ ఎన్నికల సంఘం గుర్తింపుపొందిన రాష్ట్రంలోని 40కు పైగా పార్టీలకు ఆహ్వానం పంపారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన పనులను కేంద్రప్రభుత్వం 2026లో చేపట్టనున్న నేపథ్యంలో జనాభా ఆధారంగా ఇది జరిగితే రాష్ట్రానికి 8 నియోజకవర్గాల వరకు తగ్గుతాయని స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## యూఏఈలో భారత మహిళకు మరణశిక్ష అమలు

**యూఏఈ :** యూఏఈలో భారత మహిళ షెహజాది ఖాన్‌కు మరణశిక్ష అమలైంది. తన సంరక్షణలో ఉన్న చిన్నారి మృతి కేసులో హత్య అభియోగాలు నమోదుకావడంతో ఉత్తర్‌ప్రదేశ్‌లోని బాందా జిల్లాకు చెందిన ఆమెకు యూఏఈ ప్రభుత్వం మరణశిక్ష విధించిన సంగతి తెలిసిందే. తమ కుమార్తెను రక్షించాలంటూ కుటుంబం చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడంతో చివరకు ఆమె ప్రాణాలు కోల్పోయింది. ఫిబ్రవరి 15నే ఈ శిక్ష అమలైంది. ఈ విషయాన్ని దిల్లీ హైకోర్టుకు విదేశాంగ శాఖ తెలియజేసింది. యూపీలోని బాందా జిల్లా గోయ్రా ముగ్లి గ్రామానికి చెందిన షెహజాది 2020లో కిచెన్‌లో పనిచేస్తుండగా అగ్నిప్రమాదానికి గురైంది. అనంతరం ఆసుపత్రిలో చికిత్సతో కోలుకుంది. 2021లో ఉజైర్ అనే వ్యక్తి ఆమెను యూఏఈలోని అబుదాబీకి తీసుకెళతానని.. అక్కడ జీవితం బాగుంటుందని ఆశపెట్టాడు. ఆ మాటలు నమ్మి అతడితో వెళ్లింది. ఉజైర్ ఆమెను ఆగ్రాలోని తమ బంధువులైన ఫైజ్, నాడియా దంపతులకు విక్రయించాడు. వారు ఆమెను అబుదాబీకి తీసుకెళ్లారు. చివరికి ఈ వ్యవహారం కోర్టుకు చేరడంతో.. న్యాయస్థానం ఆదేశాలతో ఫైజ్-నాడియా దంపతులపై మానవ అక్రమ రవాణా కేసు నమోదు చేశారు. తాజాగా ఫిబ్రవరి 16వ తేదీన అక్కడి జైలు అధికారులు షెహజాది చివరి కోరిక ఏమిటని అడగ్గా.. కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి మాట్లాడతానని అభ్యర్థించింది. దీంతో యూపీలోని ఆమె కుటుంబ సభ్యులతో వారు మాట్లాడించారు. ఈ సందర్భంగా తాను నిర్దోషినని ఆమె కుటుంబం వద్ద కన్నీటి పర్యంతమైంది. తాజాగా ఆమెకు మరణశిక్ష అమలైంది.

## అసభ్య పదజాలం 'టాలెంట్' కాదు

### అల్హాబాదియాకు సుప్రీంలో ఊరట



**న్యూఢిల్లీ :** 'ఇండియాస్ గాట్ లాటెంట్' వేదికగా యూట్యూబర్ రణవీర్ అల్హాబాదియా చేసిన వ్యాఖ్యలు దేశమంతటా తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంలో అల్హాబాదియాకు సుప్రీం కోర్టులో భారీ ఊరట లభించింది. పాడ్‌కాస్ట్‌ను రద్దు చేయాలన్న ప్రాసిక్యూషన్ వాదనను తిరస్కరించిన న్యాయస్థానం.. దానిని తిరిగి పునఃప్రారంభించేందుకు యూట్యూబర్‌కు అనుమతి ఇచ్చింది. ఈ సందర్భంగా అల్హాబాదియాకు న్యాయస్థానం మరోసారి చురకలు అంటించింది. భావప్రకటనా స్వేచ్ఛకు పరిమితులు ఉన్నాయని, అసభ్య పదజాలం వాడటం హాస్యం కాదని మందలించింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు అరెస్టు నుంచి రక్షణను పొడిగించిన ధర్మాసనం.. గువహాటిలో నమోదైన కేసులో దర్యాప్తునకు హాజరు కావాలని ఆదేశించింది. నైతికత, భావప్రకటనా స్వేచ్ఛను సమతుల్యం చేసుకోవాల్సిన అవసరం ఉందని సుప్రీం కోర్టు ఈ సందర్భంగా అభిప్రాయపడింది. డిజిటల్ కంటెంట్‌పై మార్గదర్శకాలు రూపొందించేటప్పుడు ఈ అంశాలను కూడా దృష్టిలో ఉంచుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది.

## ఉత్తర, దక్షిణ కరోలినా రాష్ట్రాల్లో కార్చిచ్చు

### అత్యవసర పరిస్థితి విధింపు



**కరోలినా :** అమెరికాలోని ఉత్తర కరోలినా, దక్షిణ కరోలినా రాష్ట్రాల్లో కార్చిచ్చు వ్యాపించింది. ఇప్పటికే వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అగ్నిమాపక సిబ్బంది దానిని ఆర్పేందుకు తీవ్ర స్థాయిలో యత్నిస్తున్నారు. దక్షిణ కరోలినా రాష్ట్ర అటవీ సంరక్షణ విభాగం ప్రకారం.. ఇప్పటికే 4.9 చదరపు కిలోమీటర్ల మేరకు అటవీ భూమి దగ్ధమైపోయింది. ఇప్పటి వరకు ఈ కార్చిచ్చులో ఎవరు గాయపడినట్లు, ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం లేదు. సౌత్ కరోలినాలో అత్యవసర పరిస్థితి విధిస్తున్నట్లు ఆ రాష్ట్ర గవర్నర్ హెన్రీ మెక్‌మాస్టర్ ప్రకటించారు. ఇక పరిస్థితిని అదుపు చేసేందుకు అగ్నిమాపక సిబ్బంది యత్నిస్తునట్లు వెల్లడించారు. మొత్తం 175 ప్రదేశాల్లో మంటలు వ్యాపించాయని వెల్లడించారు. నార్త్ కరోలినాలో నాలుగు వేర్వేరు అటవీప్రాంతాల్లో రేగిన కార్చిచ్చుతో 161 హెక్టార్లు దగ్ధమయ్యాయి. వీటిల్లో ఉవారీ నేషనల్ ఫారెస్ట్‌లో చెలరేగిన మంటలు అతిపెద్దవని అధికారులు చెబుతున్నారు.

### జపాన్‌లో 30 ఏళ్లలో అతిపెద్ద కార్చిచ్చు..

జపాన్‌లో గత 30 ఏళ్లలో ఎన్నడూ చూడనంత అతిపెద్ద కార్చిచ్చు వ్యాపించింది. దీంతో ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. ఇప్పటి వరకు 4,500 ఎకరాల్లో అటవీ సంపద కాలి బూడిదయ్యింది. ఈ మంటలు అసలు ఇప్పట్లో శాంతించేలా లేవని అధికారులు చెబుతున్నారు. ఆ దేశ ఫైర్ అండ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ అంచనాల ప్రకారం ఈ కార్చిచ్చును తొలుత బుధవారం గుర్తించారు. నాడు కనీసం 84 ఇళ్లను ఇది కాల్చేసింది. అదే సమయంలో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. ఆదివారం ఉదయం దాదాపు 4,600 మందిని ఇళ్లు ఖాళీ చేయాలని ఆదేశించారు. 1,200 ఇళ్లలోని వారిని అత్యవసర వసతి ప్రదేశాలకు తరలించారు. దాదాపు 1,700 మంది సిబ్బంది మంటలను ఆర్పేందుకు తరలించారు. సహాయక చర్యల కోసం విమానాలను కూడా రంగంలోకి దించారు. 1992లో హొక్కైడో వచ్చిన కార్చిచ్చుతో పోలిస్తే ఇది చాలా పెద్దది. నాడు అది 1,000 హెక్టార్ల అటవీ భూమిని దగ్ధం చేసింది.

## నెల రోజుల శిశువుకు 40 వాతలు




**భువనేశ్వర్:** ఒడిశాలోని నవరంగాపూర్ జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. చికిత్స పేరుతో అనారోగ్యంతో బాధపడుతున్న నెల రోజుల శిశువుకు కుటుంబ సభ్యులు ఇనుప కడ్డీని కాల్చి శరీరంపై 40 వాతలు పెట్టారు. విషయం తెలుసుకున్న గ్రామ పంచాయతీ సిబ్బంది చిన్నారిని వెంటనే దగ్గరలోకి ఆస్పత్రికి తరలించడంతో ప్రాణాపాయం తప్పింది. గంభరిగూడ పంచాయతీ పరిధిలోని ఓ గ్రామంలో ఈ ఘటన వెలుగుచూసింది. గ్రామానికి చెందిన కుటుంబంలోని నెల రోజుల వయసున్న ఓ చిన్నారి వారం రోజులుగా తీవ్ర జ్వరం, జలుబుతో బాధపడుతోంది. ఎంతకీ ఆరోగ్యం కుదుటపడకపోవడంతో కుటుంబసభ్యులు పసివాడికి గాలి సోకిందని భావించారు. వైద్యం అందించడానికి బదులు మూఢనమ్మకాలకు ప్రభావితమై.. ఇనుప కడ్డీని కాల్చి దానితో శిశువు శరీరంపై 40 చోట్ల వాతలు పెట్టారు. అనంతరం చిన్నారి ఆరోగ్యం మరింత క్షీణించడంతో పంచాయతీ సిబ్బంది స్థానిక ఉమర్‌కోట్ ప్రభుత్వాసుపత్రిలో చేర్చారు. అనారోగ్యం పాలైన వారికి ఈ విధంగా వేడి లోహంతో ముద్ర వేయడం వల్ల శరీరంపై ఉన్న దుష్టశక్తులు పోతాయని అక్కడి వారు నమ్మతారని అధికారులు పేర్కొన్నారు. ఇదే విధంగా చిన్నారి తలపై, కడుపుపై 40 వాతలు పెట్టారని అన్నారు. విషయం తెలుసుకున్న నవరంగాపూర్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ సంతోష్ కుమార్ పండా ఆస్పత్రిని సందర్శించి శిశువు ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. మారుమూల గ్రామాల ప్రజలు మూఢనమ్మకాల బారిన పడకుండా వారికి అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

## ఐటీ రూల్స్‌పై పిల్.. కేంద్రానికి సుప్రీం నోటీసులు

**న్యూఢిల్లీ:** ఐటీ నిబంధనలను(2009) సవాలు చేస్తూ దాఖలైన ఓ ప్రజాప్రయోజన వ్యాజ్యంపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. దీనిపై ఆరు వారాల్లోగా స్పందన తెలియజేయాలంటూ కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు పంపింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎక్స్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల నుంచి సమాచారాన్ని తొలగించడానికి ముందు వాటిని రూపొందించిన కంటెంట్ క్రియేటర్లకు నోటీసు ఇవ్వాలని సాఫ్ట్‌వేర్ ఫ్రీడమ్ లా సెంటర్ అనే సంస్థ సుప్రీంలో పిటిషన్ దాఖలు చేసింది. పిటిషనర్ తరఫు సీనియర్ న్యాయవాది ఇందిరాజైసింగ్ వాదనలు వినిపిస్తూ.. సామాజిక మాధ్యమాల నుంచి సమాచారాన్ని తొలగించే అధికారం ప్రభుత్వానికి ఉన్నప్పటికీ ఆ పోస్టు చేసిన వ్యక్తికి నోటీసులివ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. అలా చేయకపోవడం సహజ న్యాయసూత్రాలను ఉల్లంఘించడమేనని ఆమె వాదించారు.

దీనిపై విచారణ జరిపిన జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసిహ్‌లతో కూడిన ధర్మాసనం మాట్లాడుతూ.. ప్రముఖ వ్యక్తులు ఎవరైనా సోషల్ మీడియాల్లో ఏదైనా సమాచారాన్ని పోస్ట్ చేస్తే.. దానిని తొలగించే ముందు వారికి నోటీసులు జారీ చేసి.. వాదనలు వినాల్సిందిగా భావిస్తున్నట్లు వెల్లడించింది. ఈమేరకు కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేస్తూ.. ఆరు వారాల్లోగా సమాధానం ఇవ్వాలని ఆదేశించింది.

సంపాదకీయం



# ఎన్నికల సంఘం విశ్వసనీయతపై నీలినీడలు!

ఎన్నికల వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారానే ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేసుకోగలం. నేటికీ పటిష్ట మైన విధానాలు లేదా, విదులు లేకుండా పోయాయి. ఇసి అండతో బోగస్ ఓట్లు సృష్టించారని ఇటీవల బెంగాల్ సిఎం మమతా బెనర్జీ పదేపదే ఆరోపిస్తున్నారు. అయితే దీనిపై ఇసి కూడా పెద్దగా స్పందించలేదు. పటిష్టమైన ఓటు నమోద్ కార్యక్రమం జరగడం లేదు. ఆధార్, పాన్ కార్డు, బ్యాంక్ అకౌంట్లు పక్కాగా ఉంటున్నా, ఓటర్ కార్డు మాత్రం పక్కాగా ఉండడం లేదు. ఇకపోతే ఎన్నికల వ్యవహారంలో ప్రభుత్వం జోక్యం లేదని చెప్పుకుంటున్నా..అది పెద్దగా ప్రభావం చూపే అంశం కాదు. ఎందుకంటే ఎన్నికల కమిషన్ మొత్తం కేంద్రం కనుసన్నల్లోనే సాగుతోంది. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా, బిజెపి అధికారంలో ఉన్నా అదే జరుగుతోంది. ఇటీవల ప్రధాన ఎన్నికల కమిషన్ నియామకం చూస్తే విషయం మరోమారు అర్థం చేసుకో వచ్చు. నిజానికి అప్పుడప్పుడూ సుప్రీంకోర్టు జోక్యం ద్వారా మనదేశ ప్రజాస్వామ్యం బలపడుతోంది. నిరంకుశ పాలకుల కబంధ హస్తాల్లోంచి వ్యవస్థలను రక్షించుకునే అవకాశం వస్తోంది. అయితే సుప్రీం తీర్పులను కూడా కాలరాస్తున్నాం. కోర్టులు,ధర్మాసనాలు ఇచ్చే తీర్పులను బేఖాతర్ చేస్తున్నాం. ఎన్నికల సంఘం నియామకాలపై సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం రెండేళ్ల క్రితం ఇచ్చిన ఆదేశాలు మోడీ ప్రభుత్వం పక్కన పెట్టింది. ఎన్నికల సంఘం స్వతంత్రంగా వ్యవహరించకపోవడం, ఎన్నికలను సజావుగా నిర్వహించక పోవడం వంటి ఆరోపణలను ఇసి ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో సుప్రీం ధర్మాసనం రెండేళ్ల క్రితం ఇచ్చిన తీర్పు మేల్కొలుపు లాంటిది. ఏకపక్షంగా తమ ఇష్టంవచ్చిన వారిని ఎన్నికల కమిషనర్లుగా నియమించడం, వారు మోడీ కనుసన్నల్లో ఎన్నికలు నిర్వహించడం జరుగుతోందన్న విమర్శలు ఉన్నాయి.ఈ క్రమంలో ప్రధాన ఎన్నికల కమిషనరు,ఎన్నికల కమిషనర్ల నియామకాలపై సుప్రీం కోర్టు చారిత్రాత్మక తీర్పు వెలువ రించింది. ప్రధాన మంత్రి, లోక్‌సభలో ప్రతిపక్షనేత, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సభ్యులుగా ఉన్న త్రిసభ్య కమిటీయే ఎన్నికల సంఘంలో నియామకాలను చేపట్టాలని స్పష్టం ఆదేశాలు ఇచ్చింది. అదే విధంగా నిరంకుశంగా వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకోవాలని చూస్తున్న పాలకులకు వార్నింగ్ లాంటిదని అంతా అనుకున్నారు. శక్తివంతమైన తుపాకీ కన్నా ఓటు చాలా శక్తివంత మైనదని ధర్మాసనం తన తీర్పులో పేర్కొన్నారు. బలహీనంగా ఉన్న వ్యక్తిని ఎన్నికల కమిషనర్‌గా నియమించలేరని కూడా ఆనాడు ధర్మాసనం వ్యాఖ్యానించింది. దేశంలోని చట్టసభలకు ఎన్నికలను స్వేచ్ఛగా, న్యాయంగా నిర్వహించేందుకు రాజ్యాంగం ద్వారా అధికారం పొందిన ఎన్నికల సంఘం నిష్పక్ష పాతంగా వ్యవహరించాలి. కొన్ని లోపాలు, లొసుగులు వున్నప్పటికీ ఎన్నికలను స్వేచ్ఛగా, న్యాయంగా నిర్వహించటంలో ఎన్నికల కమిషన్ విశ్వసనీయతను నిరూపించుకోవాలి. అయితే ఈ తీర్పును మోడీ ప్రభుత్వం తుంగలో తొక్కింది. ఇటీవల ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా కేరళ కేడర్‌కు చెందిన ఐఎఎస్ జ్ఞానేశ్ కుమార్‌ను ప్రభుత్వం నియమించింది. సుప్రీం ప్రధాన న్యాయమూర్తి సభ్యులుగా ఉండాల్సిన కమిటీని కేంద్రం పట్టించుకోలేదు. దీనిపై మరోమారు సుప్రీంలో కేసు నడుస్తోంది. ఇది తేలాల్సి ఉంది. ఈలోగా రాజీవ్ కుమార్ పదవీకాలం ముగియడంతో ఎంపిక అనివార్యం అయ్యింది. అయితే వ్యవస్థలను భ్రష్టు పట్టించడం అన్నది కాంగ్రెస్ జమానా నుంచే ప్రారంభం అయ్యింది. దేశాన్ని, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కిన కాంగ్రెస్, తదుపరి పాలకులకు బాటలు వేసింది. అయితే ఇటీవలి కాలంలో ఎన్నికల నిర్వహణలో కమిషన్ వ్యవహరిస్తున్న తీరు పలు ప్రశ్నలకు తావిస్తోంది. బరిలో నిలిచిన అన్ని పార్టీల మధ్య సమతుల్యత పాటిస్తూ ఎన్నికల్లో ధన బలం వినియోగాన్ని నివారించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి సక్రమంగా అమలయ్యేలా చూడాల్సిన కమిషన్ తన కర్తవ్య నిర్వహణలో విఫలం కావడం క్షంతవ్యం కాదు. సుప్రీం ఆదేశాల మేరకు కమిటీ సిఫార్సుల మేరకు కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్లను రాష్ట్రపతి నియమిం చాలన్న ఆదేశాలతో పటిష్ట ఎన్నికల సంఘం నిర్మాణానికి ప్రభుత్వం ముందుకు రాలేదు. ఐదుగురు సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవంగా ఇచ్చన తీర్పు వ్యవస్థలను కాలరాస్తున్న వారికి గుణపాఠం కావాలి. అది బిజెపి కావచ్చు..లేదా ఇతర ప్రాంతీయ పార్టీలు కావచ్చు..ఇదో హెచ్చరికగా గుర్తించాలి. సిఇసి, ఎన్నికల కమిషనర్ల నియామకాల కోసం కొలీజియం వంటి వ్యవస్థను రూపొందించాలన్న సూచనను స్వాగతించాల్సిందే. ప్రజాస్వామ్యంలో ఎన్నికల నిర్వహణ అత్యంత పారదర్శకంగా ఉండాలి. పారదర్శకత లేకపోతే వినాశకర పరిణామాలకు దారితీస్తుంది. ఎన్నికల కమిషన్ న్యాయబద్ధంగా, నిజాయితీగా వ్యవహరించాల్సి ఉంది. నిజానికి ఇసి తీరు ఈ మధ్య దిగజారిందన్న విమర్శలు ఉన్నాయి. ఎన్నికల్లో పెరుగుతున్న ధనబలం, నేరపూరిత రాజకీయాలు వంటి అంశాలపై కఠినంగా వ్యవహరించలేక పోతున్నది. అధికారంలో ఉన్న పార్టీ అధికారాన్ని అంటిపెట్టుకుని ఉండేందుకు ఎన్నికల కమిషన్‌ను ఒక పావుగా వాడుకోవాలని ఎప్పుడూ ప్రయత్నిస్తుంది. ఇసి స్వతంత్రంగా ఎన్నికల నిర్వహణ అన్నది కేవలం శేషన్ హయాంలో మాత్రమే జరిగింది. ప్రజల అభీష్టాన్ని ప్రతిబింబించేలా ఎన్నికల ప్రక్రియ స్వచ్ఛతను కాపాడుకోవాల్సిన అవసరముంది. సిబిఐ అధిపతి, లోక్‌పాల్ నియామకాల తరహాలోనే సిఇసి, ఎన్నికల కమిషనర్ల నియామకం జరగాలి. పలు సందర్భాల్లో లక్షల వరకు ఓట్లు గల్లంతు అయినట్లుగా ఆరోపణలు వచ్చాయి. అనేకసార్లు అక్రమాలు, అవకతవకలు బయటపడ్డాయి. ఎన్నికల కమిషన్‌ను పూర్తి స్థాయిలో సంస్కరించి దాని సమగ్రతను కాపాడేందుకు, కేంద్ర ప్రభుత్వం, అధికార పార్టీ ప్రభావం పడకుండా రక్షించుకునేందుకు చర్యలు తీసుకోవడం అవసరం. దీనితో పాటు పదవీ విరమణ చేసిన ఎన్నికల కమిషనర్లు తరువాత ప్రభుత్వ పదవుల్లో అంటే గవర్నర్లుగానో, చట్టసభల సభ్యులుగానో నియమితులు కావటాన్ని కూడా నిషేధించాలి. ఇసి నిష్పక్షపాతంగా వ్యవహరించే విధంగా చట్టాన్ని పటిష్టంగా, మరింత పారదర్శకంగా రూపొందించుకోవాలి. ఓటరు కార్డు ఉన్నా ఓట్లు గల్లంతవుతున్న తీరుకు అడ్డుకట్టు పడాలి. అప్పుడే భారత ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. ప్రజలు కూడా స్వేచ్ఛగా తాము కోరుకున్న పార్టీకే ఓటేస్తారు. సరైన వ్యక్తులను ఎన్నుకుంటారు.

# కొత్త దంపతులు త్వరగా పిల్లలను కనాలి

## జనాభా పెంచడానికి ఇదొక్కటే మార్గం

## తమిళనాడు సిఎం స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు



**చెన్నై, మార్చి 3 :** లోక్‌సభ నియోజకవర్గ పునర్విభజన విషయంలో జనాభా ప్రాతిపదికన చేపడితే నష్టపోతామని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ గత కొంతకాలంగా కేంద్రంపై విమర్శలు గుప్పిస్తున్నారు. జనాభా ప్రాతిపదికన మాత్రమే నియోజకవర్గాలను నిర్ణయిస్తే.. రాష్ట్రంలో లోక్‌సభ స్థానాలు తగ్గుతాయని ఆయన ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ అంశంపై తాజాగా మరోసారి స్పందించిన స్టాలిన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పునర్విభజనతో నష్టం జరగకుండా ఉండాలంటే కొత్తగా పెళ్లయిన జంటలు అత్యవసరంగా పిల్లల్ని కనాలని కోరారు. నాగపట్నంలోని ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ స్టాలిన్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. ‘నవ దంపతులు సంతానం విషయంలో కొంత సమయం తీసుకోవాలని గతంలో నేనే చెప్పా. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితులు మారాయి. నియోజకవర్గాల పునర్విభజన కోసం కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోన్న వేళ ఇప్పుడలా చెప్పలేను. అంతకుముందు మేం కుటుంబనియంత్రణపై దృష్టిసారించాం. కానీ ఇప్పుడు జనాభా పెంచుకోక తప్పని పరిస్థితుల్లోకి నెట్టివేయబడ్డాం. అందుకే నేను కోరుకునేది ఒక్కటే. కొత్తగా పెళ్లయిన దంపతులు త్వరగా పిల్లలను కనండి. వారికి మంచి తమిళ్ పేర్లు పెట్టండి‘ అని సీఎం రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల కొళత్తూర్‌లోని ఓ వివాహ వేడుకలోనూ స్టాలిన్ ఇదేతరహా వ్యాఖ్యలు చేశారు. ‘పరిమితంగా పిల్లలను కని సంపదతో జీవించాలనే ఉద్దేశంతో కుటుంబ నియంత్రణ ప్రచారాన్ని చేపట్టాం. కానీ, దీని కారణంగా రానున్న కాలంలో నియోజకవర్గాల పునర్విభజన జరిగినప్పుడు లోక్‌సభ స్థానాలు తగ్గే పరిస్థితి ఏర్పడింది‘ అని వ్యాఖ్యానించారు. మరోవైపు, ఈ అంశంపై చర్చించేందుకు ఈనెల 5న సీఎం అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చారు. ఇందులో పాల్గొనాలంటూ ఎన్నికల సంఘం గుర్తింపుపొందిన రాష్ట్రంలోని 40కు పైగా పార్టీలకు ఆహ్వానం పంపారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన పనులను కేందప్రభుత్వం 2026లో చేపట్టనున్న నేపథ్యంలో జనాభా ఆధారంగా ఇది జరిగితే రాష్టానికి 8 నియోజకవర్గాల వరకు తగ్గుతాయని స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# కాంగ్రెస్ హిందూవ్యతిరేకి

## అయోధ్య, కుంభమేళాకు హాజరు కాని నేతలు

## విమర్శలు ఎక్కుపెట్టిన బీజేపీ

**న్యూఢిల్లీ, మార్చి 3:** కుంభమేళా, అయోధ్య కార్యక్రమానికి కాంగ్రెస్ నేతలు హాజరు కాకపోవడంపై బీజేపీ మరోమారు విమర్శలు గుప్పించంది. బీజేపీ, కాంగ్రెస్ మధ్య మరోసారి మాటల యుద్ధం నడుస్తోంది. ప్రధాని మోడీ గుజరాత్‌లోని సోమనాథ్ ఆలయాన్ని సందర్శించిన సందర్భంగా కాంగ్రెస్‌పై బీజేపీ మాటల దాడి చేసింది. కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాహుల్‌గాంధీ, మల్లిఖార్జున ఖర్గేలను లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించింది. 2024లో అయోధ్య రామాలయ ప్రారంభోత్సవానికి వారు హాజరకాలేదు. 2025లో మహా కుంభమేళాకు కాంగ్రెస్ నాయకులు హాజరుకాలేదని.. వాళ్లంతా హిందూ వ్యతిరేకులని బీజేపీ ధ్వజమెత్తింది. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా ఫొటోలు పెట్టి విమర్శలు చేసింది. రాహుల్ గాంధీ కుటుంబం మొత్తం హిందూ మతాన్ని వ్యతిరేకిస్తుంది. వారు బాబర్ నిర్మించిన మసీదుకు మూడుసార్లు వెళ్లారు కానీ రాముడి ఆలయంలో శ్రీరాముని దర్శనం కోసం వెళ్లలేదు. రాహుల్ గాంధీ తరచుగా రాయ్‌బరేలికి వెళ్తారు. కానీ ఆయన ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళా జరిగే ప్రదేశానికి వెళ్లలేకపోయారు. ఇది కేవలం 2 గంటల రెండు నిమిషాల 120 కి.మీ. దూరంలో ఉంది‘ అని బీజేపీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారి పేర్కొన్నారు ఇక హిందీ పోస్టులో బీజేపీ మరో విమర్శ చేసింది. ‘శతాబ్దాల పోరాటం మరియు నిరీక్షణ తర్వాత అయోధ్యలో ఒక గొప్ప రామాలయం నిర్మించబడింది. మోడీ చేతుల మీదుగా జనవరి 22, 2024న రామ్‌లాలా ప్రాణ ప్రతిష్ట జరిగింది. కానీ ఆలయ నిర్మాణాన్ని ఎప్పుడూ వ్యతిరేకించే కాంగ్రెస్, రాహుల్ గాంధీ ఆహ్వానం అందుకున్న తర్వాత కూడా వేడుకకు హాజరు కాలేదు. కాంగ్రెస్ తన ఓటు బ్యాంకును సంతృప్తి పరచుకోవడానికి హిందువుల మనోభావాలను ఎప్పుడూ దెబ్బతీస్తుంది‘ అని బీజేపీ పేర్కొంది. బీజేపీ విమర్శలను మల్లిఖార్జున ఖర్గే కుమారుడు ప్రియాంక్ ఖర్గే ఖండించారు. బీజేపీ వాదన ప్రకారం.. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్, కేంద్రమంత్రి హెచ్‌డీ కుమారస్వామి వంటి మిత్రపక్షాల నాయకులు కూడా కుంభమేళాకు హాజరుకాలేదు. వీళ్లను కూడా హిందూ వ్యతిరేకులుగా పరిగణించాలా.. అని బీజేపీని ప్రశ్నించారు.

# వైభవంగా ఆస్కార్ అవార్డుల సంబరం

## ఆనోరా మూవీకి అవార్డుల పంట

## అన్ని విభాగాల్లోనూ ఉత్తమ చిత్రంగా ఎంపిక



**లాస్‌ఎంజిల్స్, మార్చి 3:** యావత్ సినీ ప్రపంచం ఆసక్తిగా ఎదురు చూసిన ఆస్కార్ అవార్డుల సంబరం అంగరంగ వైభవంగా జరిగింది. రొమాంటిక్ కామెడీ డ్రామాగా రూపొందిన ’అనోరా’కు అవార్డుల పంట పండింది. ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటి, స్క్రీన్‌ప్లే, ఎడిటింగ్ విభాగాల్లో అవార్డులను సొంతం చేసుకుంది. ’ది బ్రూటలిస్ట్’లో నటనకు గానూ ఉత్తమ నటుడిగా అడ్రియన్ బ్రాడీ.. ’అనోరా’లో నటనకు మైకీ మ్యాడిసన్ ఉత్తమ నటిగా అవార్డు అందుకున్నారు. సీన్ బేకర్ (అనోరా) ఉత్తమ దర్శకుడిగా అవార్డు సొంతం చేసుకున్నారు. ఇక ’ఎ రియల్ పెయిన్’ చిత్రానికి కీరన్ కైల్ కల్కిన్ ఉత్తమ సహాయ నటుడిగా.. ’ఎమిలియా పెరెజ్’లో నటనకు జోయా సాల్దానా ఉత్తమ సహాయ నటిగా ఆస్కార్ అందుకున్నారు. గతేడాది బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిన ’డ్యూన్: పార్ట్2’ ఉత్తమ సౌండ్, విజువల్ ఎఫెక్ట్స్ విభాగంలో ఆస్కార్‌ను సొంతం చేసుకుంది. ఇక లైవ్ యాక్షన్ షార్ట్ ఫిల్మ్ విభాగంలో మన దేశం నుంచి నామినేషన్‌లో నిలిచిన ’అనూజ’ చిత్రానికి మాత్రం నిరాశ ఎదురైంది. ఆ కేటగిరిలో ’ఐయామ్ నాట్ ఏ రోబో’ ఉత్తమ లఘు చిత్రంగా అవార్డును గెలుచుకుంది. లాస్ ఏంజెలెస్ డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా జరిగిన 97వ అకాడెమీ అవార్డుల వేడుకకు హాలీవుడ్ ముఖ్య తారాగణంతో పాటు, సాంకేతిక నిపుణులు హాజరయ్యారు. నటీమణులు ఫ్యాషన్ ప్రపంచానికి సరికొత్త భాష్యం చెబుతూ ట్రెండీ దుస్తుల్లో మెరిశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన





ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. ఆస్కార్ అవార్డుల వేడుకకు వచ్చిన అతిథులతో నటి, వ్యాఖ్యాత అమేలియా డిమో÷-డలెన్‌బర్గ్ చిట్‌చాట్ చేశారు. అరియానా గ్రాండే, సింథియా ఎరివో, డోజా క్యాట్, లిసా, క్వీన్ లతీఫా, రేయ్‌లు తమ ప్రదర్శనతో ఆహూతులను అలరించారు. సినీరంగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన అవార్డు ఆస్కార్ అత్యున్నత అవార్డును ఒక్కసారైనా అందుకోవాలని ప్రతీ నటుడు, ఆర్టిస్ట్, టెక్నీషన్ అనుకుంటూ ఉంటారు. అలాంటి అవార్డుల ప్రదానోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కాలిఫోర్నియాలోని లాస్ ఏంజిల్స్‌లో గల డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా సాగింది. ఈ వేడుకకు సినీ తారలతోపాటు టెక్నీషియన్స్ హాజరయ్యారు. ఉత్తమ సహాయ నటుడితో మొదలైన అవార్డుల ప్రదానోత్సవం బెస్ట్ పిక్చర్‌తో ముగిసింది.ఇక అనోరా కథ విషయానికొస్తే.. ఇదో వేశ్య కథ. రొమాంటిక్ కామెడీ డ్రామా నేపథ్యంలోనే దీన్ని తెరకెక్కించారు. రష్యాకి చెందిన కోటీశ్వరుడైన కుర్రాడు చదువుకోవడానికి అమెరికా వస్తాడు. అక్కడ 23 ఏళ్ల వేశ్యని కలుస్తాడు. ఆమెతో ప్రేమలో పడిపోతాడు. పెళ్లికూడా చేసుకుంటాడు. ఈ విషయం తెలుసుకున్న కుర్రాడి తల్లిదండ్రులు.. ఈ పెళ్లిని అంగీకరించరు. తమ కుమారుడిని రష్యాకు తీసుకెళ్లి పోతారు. దీంతో వేశ్య ఏం చేసింది..? అతడిని వదిలేస్తుందా..? అనేది మిగతా స్టోరీ. సుమారు 6 మిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.52 కోట్లతో ఈ చిత్రాన్ని రూపొందించగా.. ఊహించని రీతిలో 41 మిలియన్ డాలర్లు అందుకుని కలెక్షన్లలో రికార్డులు సృష్టించిందీ చిత్రం.ఇక విడుదలకు ముందే ఈ చిత్రం పలు అవార్డులు, రివార్డులు అందుకుంది. 2024 మేలో జరిగిన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ చిత్రాన్ని ప్రదర్శించగా.. విమర్శకుల ప్రశంసలు దక్కాయి. అంతేకాదు కేన్స్‌లో ప్రతిష్ఠాత్మకంగా భావించే ’పామ్ డి ఓర్’ అవార్డును సీన్ బేకర్ అందుకున్నారు. నేషనల్ బోర్డ్ ఆఫ్ రివ్యూ రూపొందించిన 10 అత్యుత్తమ చిత్రాల జాబితా-2024లో కూడా అనోరా చోటు దక్కించుకోవడం విశేషం. రెండు బ్రిటిష్ అకాడమీ ఫిల్మ్ అవార్డ్స్‌నూ అందుకుంది. ఇప్పుడు ఆస్కార్ వేడుకల్లో సత్తా చాటి.. ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోంది.



- బలంగా టీమ్ఇండియా బ్యాటింగ్ విభాగం!
- తొలి సెమీఫైనల్‌లో ఇరుజట్లు అమీతుమీ
- పలు మార్పులతో బరిలోకి భారత్
- కేఎల్ రాహుల్‌ను ఉద్వాసన పలికే అవకాశం
- రిషబ్ పంత్‌కు చాన్స్ ఇవ్వనున్న మేనేజ్మెంట్
- దుబాయ్ వేదికగా నేడు మ్యాచ్

# హ్యాట్రిక్ విజయాలతో టీమిండియా జోష్

## ఆస్ట్రేలియాతో సమరానికి భారత్ సిద్ధం

**దుబాయ్:** ఐసీసీ టోర్నీల నాకౌట్ మ్యాచ్‌ల్లో ప్రధాన అడ్డంకిగా నిలిచే ఆస్ట్రేలియా జట్టుతో భారత్ మరోసారి సమరానికి సిద్ధమవుతోంది. ఛాంపియన్స్ ట్రోఫీ తొలి సెమీఫైనల్‌లో దుబాయ్ వేదికగా ఇరుజట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. గత రికార్డులు చూస్తే టీమ్?ఇండియాపై ఆస్ట్రేలియాదే పైచేయిగా ఉంది. ఐసీసీ ఈవెంట్ల నాకౌట్ మ్యాచ్‌ల్లో చివరిసారిగా 2011 ప్రపంచకప్ క్వార్టర్‌ఫైనల్‌లో ఆస్ట్రేలియాపై భారత్ నెగ్గింది. 2015 వన్డే ప్రపంచ కప్ సెమీఫైనల్, 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్, అదే ఏడాది వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ తుదిపోరులో కంగారూల చేతిలో టీమ్ఇండియా ఓటమిపాలైంది. ఈసారి బలమైన స్పిన్ బౌలింగ్‌తో ఆస్ట్రేలియాకు చెక్ పెట్టాలని భారత్ యోచిస్తోంది. పాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్, మిచెల్ స్టార్క్ వంటి ప్రధాన ఆటగాళ్లు లేకపోయినా ఈ టోర్నీలో ఆస్ట్రేలియా జట్టు బలంగానే కనిపిస్తోంది. ఇంగ్లాండ్‌పై 350కిపైగా భారీ లక్ష్యాన్ని ఛేదించింది. గ్రూప్ స్టేజ్‌లో హ్యాట్రిక్ విజయాలు సాధించిన టీమ్ఇండియా జోష్ మీదుంది. న్యూజిలాండ్‌పై ఓ మోస్తరు లక్ష్యం నిర్దేశించి మరీ కివీస్‌ను ఓడించింది. టోర్నమెంట్‌కు ముందు జట్టులో ఐదుగురు స్పిన్నర్లను ఎంపిక చేయడంపై విమర్శలు వచ్చాయి. ఇప్పుడు అదే స్పిన్ విభాగం జట్టుకు అండగా నిలుస్తోంది. దుబాయ్‌లోని స్లో పిచ్‌లపై మాస్టర్ స్ట్రోక్‌గా నిలుస్తోంది. ఈ టోర్నీలో అన్ని మ్యాచ్‌లు దుబాయ్‌లోనే ఆడుతుండటం కూడా పిచ్ పరిస్థితులపై అవగాహన కలిగేలా చేసి టీమ్ఇండియాకు కలిసి వస్తోంది. న్యూజిలాండ్‌పై నలుగురు స్పిన్నర్లను ఆడించాలని తీసుకున్న నిర్ణయం భారత్‌కు అనుకూలాంశంగా మారింది. ఆ మ్యాచ్‌లో స్పిన్నర్లు 9 వికెట్లు పడగొట్టారు. వరుణ్ చక్రవర్తి ఐదు వికెట్లతో సత్తా చాటాడు. ఆస్ట్రేలియాతో జరిగే సెమీఫైనల్‌లో కూడా నలుగురు స్పిన్నర్లతో భారత్ బరిలోకి దిగుతుందా లేదా అనేది వేచి చూడాల్సి ఉంది. ఆస్ట్రేలియా జట్టులో మాత్రం ఆడం జంపా ఒక్కడే స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా ఉన్నాడు. గ్లెన్ మ్యాక్స్‌వెల్, ట్రావిస్ హెడ్ పార్ట్‌టైమర్లుగా సేవలందించనున్నారు. ఆస్ట్రేలియా బౌలర్లు ఇంగ్లాండ్ బ్యాటర్లకు 352 పరుగులు, అఫ్గానిస్థాన్ బ్యాటర్లకు 273 పరుగులు సమర్పించుకున్నారు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, శ్రేయస్ అయ్యర్, శుభమన్ గిల్, కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్య, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజాతో కూడిన భారత బ్యాటింగ్ విభాగం బలంగా కనిపిస్తోంది. ట్రావిస్ హెడ్, స్టీవ్ స్మిత్‌ను కట్టడి చేయడంపైనే భారత బౌలర్లు ప్రధానంగా దృష్టిసారించాల్సి ఉంది. మిచెల్ స్టార్క్, పాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్ వంటి పేసర్లు లేకపోవడం వల్ల ఆ జట్టు ఫాస్ట్ బౌలింగ్ బలహీనంగా మారింది. వీరంతా గాయాల కారణంగా టోర్నీకి ముందే దూరమయ్యారు. స్పెన్సర్ జాన్స్, నాథన్ ఎల్లిస్, డ్వారిషూస్ ఉన్నప్పటికీ అంతర్జాతీయ స్థాయిలో వారికి అనుభవం తక్కువ. అయితే ఆస్ట్రేలియాకు బ్యాటింగే ప్రధాన బలం. భారత్‌పై దూకుడుగా ఆడే ట్రావిస్ హెడ్ ఫామ్‌లోకి వచ్చాడు. మిడిలార్డర్‌లో లబుషేన్, జోష్ ఇంగ్లిస్, అలెక్స్ కేరీ అత్యంత ప్రమాదకరమైన బ్యాటర్లు. ఫామ్ లేక ఇబ్బంది పడిన గ్లెన్ మ్యాక్స్‌వెల్ కూడా బ్యాట్ ఝుళిపించడం మొదలుపెట్టాడు. కెప్టెన్ స్టీవ్ స్మిత్ ఫామ్‌తో సంబంధం లేకుండా ఎలాంటి పరిస్థితుల్లోనైనా పరుగులు రాబట్టగలిగే క్లాస్ ఆటగాడు. ఐసీసీ నాకౌట్ మ్యాచ్‌ల్లో ఆ రోజు ఎవరు బాగా ఆడితే వారికే విజయం వరిస్తుంది. ఇందుకు గత వన్డే ప్రపంచకప్ ఫైనలే ప్రత్యక్ష ఉదాహరణ. అప్పటివరకు వరుసగా పది మ్యాచుల్లో గెలిచి ఫైనల్‌కు వచ్చిన టీమ్ఇండియాను ఆసీస్ ఓడించింది. స్వదేశంలో జరిగినప్పటికీ భారత్ పరాజయం పాలైంది. ఐసీసీ టోర్నీలంటే పూర్తి శక్తిసామర్థ్యాలను ప్రదర్శించి ఆడటం ఆస్ట్రేలియా ప్రత్యేకత. దాదాపు ఎనిమిదేళ్ల తర్వాత జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకోవాలంటే ముందుగా ఆస్ట్రేలియా అనే అడ్డంకిని టీమ్ఇండియా అధిగమించాలి. మరోవైపు ఛాంపియన్స్ ట్రోఫీ సెమీ ఫైనల్స్?కు ఆస్ట్రేలియా సిద్ధమవుతోంది. గ్రూప్? స్టేజ్?లో అఫ్గానిస్థాన్?తో మ్యాచ్?లో గాయపడిన ఆల్?రౌండర్? మ్యాథ్యూ షార్ట్ రిప్లేస్?మెంట్?ను అనౌన్స్? చేసింది. సెమీఫైనల్?లో షార్ట్ స్థానాన్ని 23ఏళ్ల కూపర్ కొనొలీ భర్తీ చేయనున్నట్లు క్రికెట్ ఆస్ట్రేలియా తాజాగా ప్రకటించింది. లెఫ్ట్ ఆర్మ్? స్పిన్ ఆల్?రౌండర్?



అయిన కూపర్ 2024లో అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. అతడు ఇప్పటివరకూ 1 టెస్టు, 3 వన్డే, 2 టీ20 మ్యాచ్?ల్లో ఆసీస్?కు ప్రాతినిధ్యం వహించాడు. దుబాయ్ పిచ్? స్పిన్?కు అనుకూలిస్తుండడం వల్ల ఆసీస్ కూపర్? వైపు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. కాగా, తొలి సెమీస్?లో ఆస్ట్రేలియా, భారత్?ను ఢీ కొట్టనుంది. ఇరుజట్ల మధ్య దుబాయ్ వేదికగా మార్చి 4న ఈ మ్యాచ్? జరగనుంది. ఈ మ్యాచ్ కోసం టీం ఇండియా ప్లేయింగ్ ఎలెవన్‌లో కొన్ని మార్పులు చూడవచ్చు. ఓపెనింగ్ గురించి మాట్లాడుకుంటే, కెప్టెన్, వైస్ కెప్టెన్ జోడీ మరోసారి కనిపిస్తుంది. రోహిత్ శర్మ, శుభ్‌మాన్ గిల్ టీం ఇండియా తరపున ఓపెనింగ్‌లు చేయనున్నారు. ఆ తర్వాత, మూడవ స్థానంలో విరాట్ కోహ్లీ, నాలుగో స్థానంలో శ్రేయాస్ అయ్యర్ ప్లేయింగ్ ఎలెవన్‌లో భాగమవుతారు. ఈసారి, ఐదవ స్థానంలో మార్పు కనిపిస్తుంది. కేఎల్ రాహుల్‌ను తొలగించే అవకాశం ఉంది. ఇంగ్లాండ్ సిరీస్ నుంచి అతనికి నిరంతర అవకాశాలు లభించాయి. కానీ, అతని ప్రదర్శన ప్రత్యేకంగా ఏమీ లేదు. ఇటువంటి పరిస్థితిలో, అతన్ని తొలగించి, రిషబ్ పంత్‌కు అవకాశం ఇవ్వవచ్చు. ఆ తర్వాత హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్ ఆల్ రౌండర్లుగా ఆడుతున్నారు. కుల్దీప్ యాదవ్‌ను తొలగించే అవకాశం ఉంది. న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను వికెట్లు తీసుకున్నాడు. కానీ, అతను చాలా ఖరీదైనవాడని నిరూపించుకున్నాడు. సెమీ-ఫైనల్స్‌కు అతన్ని తొలగించి, హర్షిత్ రాణా లేదా అర్ష్‌దీప్ సింగ్‌ను జట్టులోకి తీసుకోవచ్చు. వరుణ్ చక్రవర్తి మూడో స్పిన్నర్‌గా ప్లేయింగ్ ఎలెవన్‌లో ఉంటాడు. న్యూజిలాండ్‌పై 5 వికెట్లు పడగొట్టడం ద్వారా, అతను జట్టులో తన స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. ఆ తర్వాత, మహ్మద్ షమీ కూడా ఆడుతున్నట్లు కనిపిస్తుంది.

### భారత తుది జట్టు(అంచనా)

రోహిత్ శర్మ(కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్(కీపర్), హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, మహమ్మద్ షమీ/హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తీ.

**ఆస్ట్రేలియా జట్టు :** స్టీవ్ స్మిత్ (కెప్టెన్), సీన్ అబాట్, అలెక్స్ కారీ, కూపర్ కొనొలి, బెన్ ద్వార్షుయిస్, నాథన్ ఎల్లిస్, జేక్ ఫ్రేజర్-మెక్‌గుర్క్, ఆరోన్ హార్డీ, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, స్పెన్సర్ జాన్సన్, మార్నస్ లాబుషేన్, గ్లెన్ మాక్స్‌వెల్, తన్వీర్ సంఘ, ఆడమ్ జంపా



# పరమ చెత్త కెప్టెన్ రోహిత్ శర్మ

## కాంగ్రెస్ మహిళ నేత షామా సంచలన వ్యాఖ్యలు

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఫిట్‌నెస్‌పై కాంగ్రెస్ మహిళా నేత డాక్టర్ షామా మొహమ్మద్ చేసిన కామెంట్స్ సంచలనంగా మారాయి. రోహిత్ శర్మ ఫ్యాట్ గా ఉంటాడని, బరువు తగ్గాలని ఆమె అన్నారు. రోహిత్ ఏదో లక్కీగా కెప్టెన్ అయ్యాడంటూ ఆమె చేసిన కామెంట్స్ రాజకీయ దుమారాన్ని రేపాయి. సచిన్, కోహ్లీ, ధోనీలతో పోలిస్తే రోహిత్ జస్ట్ యావరేజ్ ఆటగాడని షామా మొహమ్మద్ అభిప్రాయపడ్డారు. ఇప్పటివరకు అత్యంత ఆకట్టుకోలేని కెప్టెన్ అతనేని ఆమె చెప్పుకోచ్చారు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఆదివారం న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో రోహిత్ శర్మ 17 బంతుల్లో 15 పరుగులు చేసి ఔటైన తర్వాత కాంగ్రెస్ నాయకురాలు ఈ కామెంట్స్ చేశారు. అయితే ఈ మ్యాచ్‌లో భారత్ 44 పరుగుల తేడాతో గెలిచినప్పటికీ షామా తన పోస్టులో శర్మపై విమర్శలు గుప్పిస్తూ, రోహిత్ శర్మ లావుగా ఉన్నాడని బరువు తగ్గాలని ఇండియన్ క్రికెట్ లో ఇప్పటివరకు అత్యంత ఆకట్టుకోలేని కెప్టెన్ అని ఆమె కామెంట్ చేశారు. దీంతో ఆమె చేసిన కామెంట్స్ పై బీజేపీ నాయకులు మండిపడుతున్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో పనిచేసే మీకు కెప్టెన్సీ గురించి ఏం తెలుస్తుందంటూ బీజేపీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారి అన్నారు. బీజేపీ నేత షెహజాద్ పూనవాలా స్పందిస్తూ, "రాహుల్ గాంధీ కెప్టెన్సీలో ఢిల్లీ ఎన్నికల్లో 3సార్లు డకౌట్ అయినవారు రోహిత్ శర్మ కెప్టెన్సీ గురించి మాట్లాడటం సిగ్గుచేటు " అని అన్నారు. దీంతో తాను చేసిన కామెంట్స్ కు తీవ్ర విమర్శలు రావడంతో షామా మొహమ్మద్ వాటిని తిప్పికొట్టడానికి ప్రయత్నించారు. ప్రజాస్వామ్యంలో మాట్లాడే స్వేచ్ఛ తనకు ఉందంటూ చెప్పుకొచ్చారు. రోహిత్ ఫిట్‌నెస్ గురించి తాను సాధారణ ట్వీట్ మాత్రమే చేశానని.. ఇది బాడీ షేమింగ్ కాదన్నారు. ఒక క్రీడాకారుడు ఫిట్‌గా ఉండాలని తాను ఎప్పుడూ కోరుకుంటానని తెలిపారు. రోహిత్ కొంచెం బరువుగా ఉన్నాడని భావించాను, కాబట్టి నేను దాని గురించి ట్వీట్ చేసానని తెలిపారు. అలా చెప్పడంలో తప్పు ఏమిటి అని ఆమె ప్రశ్నించారు.

# మారని పాకిస్థాన్ వక్ర బుద్ధి

## కోహ్లీపై మొహ్సిన్ ఖాన్ దురుసు వ్యాఖ్యలు

## బాబర్ ఆజమ్ ముందు కోహ్లీ జీరో అంటూ వ్యాఖ్యలు

ఛాంపియన్స్ ట్రోఫీలో ఘోరంగా ఓడినా పాకిస్థాన్ ఆటగాళ్ల బుద్ధి మాత్రం మారడం లేదు. తాజాగా టీమిండియా స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీపై ఆ దేశ మాజీ క్రికెటర్ మొహ్సిన్ ఖాన్ నోరు పారేసుకున్నారు. బాబర్ ఆజమ్‌తో పోల్చొద్దని .. కోహ్లీ జీరో అని వాఖ్యనించాడు. బాబర్ గణాంకాలతో కోహ్లీకి పోలికా? అని ప్రశ్నించాడు. ఇలాంటి విషయాల గురించి చర్చించడం దండగ అన్నాడు. ప్రస్తుతం పాక్ క్రికెట్ గురించి చర్చించాలి. మన జట్టుకు ప్రణాళికలు, వ్యూహాలు, జవాబుదారీతనం లేవు. తిరిగి గాడిన పడాలని పేర్కొన్నారు. ఛాంపియన్స్ ట్రోఫీలో పాక్ ఆట తీరుపై ఆ దేశ క్రికెట్ మాజీలు మండిపడ్డారు. ముఖ్యంగా బాబర్ ఆజమ్ పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పాకిస్తాన్ మాజీ క్రికెటర్లు, కోచ్‌లు అతని పేలవమైన ప్రదర్శనపై విలపించారు. అయితే అందుకు భిన్నంగా మొహ్సిన్ ఖాన్ ఆశ్చర్యకరమైన ప్రకటన చేస్తూ, బాబర్ ఆజంతో పోలిస్తే విరాట్ కోహ్లీ ఏమీ కాదని నొక్కి చెప్పాడు. కోహ్లీ సున్న అంటూ ఎద్దేవా చేశాడు. మరోవైపు, పాకిస్తాన్ మాజీ క్రికెటర్ ఇంతిఖాబ్ ఆలం కూడా బాబర్ ఆజమ్ ను ఓపెనర్‌గా పంపినందుకు పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ను తీవ్రంగా విమర్శించారు. ఆజమ్ ఓపెనర్ కాదు. నంబర్ 3 బ్యాటింగ్ లైనప్ కి అతను వెన్నెముక, మీరు ఆ స్థానంలో బాబర్ ను పంపించే ఉంటే బాగుంటుంది. అతను ఖచ్చితంగా సెంచరీ కొట్టేవాడని అన్నాడు. ఇక ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా పాకిస్థాన్ తో జరిగిన మ్యాచ్ లో టీమిండియా ఘనవిజయం సాధించింది. ఈ టోర్నీకి ముందు కాస్త ఇబ్బంది పడిన విరాట్ కోహ్లీ.. ఈ మ్యాచ్ తో మంచి ఫామ్ లోకి వచ్చాడు. ఈ మ్యాచ్ లో కోహ్లీ ఆటను వీదేశీ ఆటగాళ్లు సైతం ఫిదా అయిపోయారు. అలాంటిది మొహ్సిన్ ఖాన్ విమర్శలు చేయడం సిగ్గుచేటని నెటిజన్లు ట్రోల్స్ చేస్తున్నారు. ఇవే తగ్గించుకుంటే మంచిందంటూ సూచిస్తున్నారు.

# మరింత షైన్ అవుతున్న వరుణ్..

## టాక్ ఆఫ్ ద టౌన్ గా నిలుస్తున్న చక్రవర్తి

గతేడాది కాలం నుంచి భారత మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి టాక్ ఆఫ్ ద టౌన్ గా నిలుస్తున్నాడు. వికెట్ల పంట పండిస్తూ దూసుకెళుతున్నాడు. ఇప్పటికే టీ20ల్లో తన సుస్థిరం చేసుకోగా, వన్డేల్లోనూ ఎంట్రీ బలంగా ఇచ్చాడు. తాజాగా న్యూజిలాండ్ తో జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్ లో ఐదు వికెట్లతో సత్తా చాటాడు. అయితే టీ20లకు, వన్డేలకు బౌలింగ్ లో వైవిధ్యం చూపిస్తున్నట్లు పేర్కొన్నాడు. ముఖ్యంగా వన్డేల్లో ఒకే రకమైన వేరియేషన్ కు కట్టుబడి ఉన్నట్లు పేర్కొన్నాడు. రెండు ఫార్మాట్లు వేర్వేరని, అందుకే భిన్న రకాలైన వేరియేషన్లను అమ్ముల పొదిలో ఉంచుకున్నానని పేర్కొన్నాడు. ఇక కివీస్ తో వరుణ్ చక్రవర్తిని తుదిజట్టులోకి తీసుకుంటారని మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అంచనా వేశాడు. అతని గెస్ ఫలించి వరుణ్ ఈ మ్యాచ్ లో ఆడాడు. అలాగే ఐదు వికెట్లతో సత్తా చాటి, ఆడిన తొలి ఐసీసీ వన్డే టోర్నీలోనే ఘనంగా తన ఎంట్రీ చాటుకున్నాడు. గతేడాది టీఎన్‌పీఎల్ సందర్భంగా దిండిగుల్ జట్టుకు వీరిద్దరూ కలిసి ఆడారు. అప్పటి నుంచే వరుణ్ తో అశ్విన్ కు సాన్నిహిత్యం ఉంది. ఐసీసీ టోర్నీలో ఆడటంతోనే వరుణ్ ఎమోషనల్ అయ్యాడు. నిజానికి మూడేళ్ల కిందటే తను తొలిసారిగా ఐసీసీ టోర్నీ ఆడాడు. దుబాయ్ లో జరిగిన టీ20 ప్రపంచకప్ లో ఆడిన వరుణ్ కు చేదు అనుభవాలు ఎదురయ్యాయి. ఆ టోర్నీలో ఘోరంగా విఫలమయ్యాడు. దీంతో విమర్శలు చెలరేగడంతో తను తెరమరుగయ్యాడు. ఆ తర్వాత జాతీయ జట్టులోకి రావడానికి మూడేళ్ల టైం పట్టింది. ఇక గతేడాది సౌతాఫ్రికా టూర్ నుంచి షైన్ అవుతున్న వరుణ్.. తన జోరుతో వన్డేల్లోకి కూడా ఎంట్రీ ఇచ్చాడు. ఈ టోర్నీలో భారత్ తరపున అత్యుత్తమ బౌలింగ్ ప్రదర్శన (5-42) తనదే కావడం విశేషం. ఓవరాల్ గా కివీస్ పేసర్ మ్యాట్ హెన్రీ (5-42)తో కలిసి బెస్టింగ్ బౌలింగ్ లో తను సంయుక్తంగా అగ్రస్థానంలో ఉన్నాడు. ఇక కివీస్ తో మ్యాచ్ లో తను తొలుత గతం గుర్తుకొచ్చి, ఎమోషనల్ అయితే, కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ తదితరులు తన దగ్గరకొచ్చి ధైర్యం చెప్పారని చెప్పుకొచ్చాడు. డార్క్ హార్స్ గా బరిలోకి దిగిన వరుణ్ సత్తా చాటడంతో ఆస్ట్రేలియాతో మంగళవారం జరిగే సెమీ ఫైనల్ కు జట్టు సెలెక్షన్ క్లిష్టంగా మారిపోయింది. కివీస్ తో మ్యాచ్ లో నలుగురితో ఆడిన ఫలితం రాబట్టిన టీమిండియా, అదే వ్యూహంతో బరిలోకి దిగాలని పలువురు సూచిస్తున్నారు. దీంతో హర్షిత్ రాణా మరోసారి రిజర్వ్ కు పరిమితమయ్యే అవకాశముంది. ఏదేమైనా అన్ని రంగాల్లో బలంగా ఉన్న టీమిండియా.. రేపటి మ్యాచ్ లో ఫేవరెట్ గా బరిలోకి దిగుతోంది. మరో సెమీస్ లో సౌతాఫ్రికాతో న్యూజిలాండ్ .. లాహోర్లో తలపడనుంది.





### ప్రభాస్ సరసన నటించనున్న
# భాగ్యశ్రీ బోర్సే

పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ సినిమాల కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సంగతి తెలిసిందే. గతేడాది కల్కి సినిమాతో బాక్సాఫీస్ వద్ద హిట్టు కొట్టాడు డార్లింగ్. ఈ ప్రాజెక్ట్ తర్వాత వరుసగా తన సినిమాలను కంప్లీట్ చేయాలని భావిస్తున్నారు. ఈ క్రమంలోనే కొన్ని నెలలుగా వరుస సినిమాల చిత్రీకరణలతో బిజీగా ఉన్నాడు. ఇప్పటికే డైరెక్టర్ మారుతి తెరకెక్కిస్తోన్న రాజా సాబ్ చిత్రీకరణలో బిజీగా ఉన్నాడు. హారర్ కామెడీ డ్రామాగా రాబోతున్న ఈ చిత్రంలో మాళవిక మోహనన్, రిద్ధి కుమార్, నిధి అగర్వాల్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. అలాగే డైరెక్టర్ హను రాఘవపూడి దర్శకత్వంలో వస్తోన్న ప్రేమకథ చిత్రంలో కొత్త అమ్మాయి ఇమాన్వి కథానాయికగా నటిస్తుంది. ఇదిలా ఉంటే.. తర్వలోనే మరో ప్రాజెక్ట్ స్టార్ట్ చేయనున్నాడు. అసలు విషయానికి వస్తే.. సందీప్ రెడ్డి డైరెక్షన్లో స్పిరిట్ చిత్రంలో నటించనున్నాడు ప్రభాస్. అలాగే డైరెక్టర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలోనూ ఓ ప్రాజెక్ట్ చేయనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. వీరిద్దరి కాంబోలో రాబోతున్న ఈ సినిమా డిఫరెంట్ గా ఉండనుందని సమాచారం. తాజాగా ఈ మూవీ గురించి ఓ క్రేజీ న్యూస్ చక్కర్లు కొడుతుంది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో ప్రభాస్ సరసన మరో కొత్త హీరోయిన్ నటించనుందట. ఆమె మరెవరో కాదు.. భాగ్య శ్రీ బోర్సే.

# ఎన్టీఆర్- ప్రశాంత్ నీల్ మూవీ..

### అంచనాలకు మించి: నిర్మాత ఆసక్తికర వ్యాఖ్యలు

ఎన్టీఆర్– ప్రశాంత్ నీల్ కాంబినేషన్లో తెరకెక్కుతున్న చిత్రంపై నిర్మాత రవిశంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఇప్పటి వరకూ చూడని విభిన్న కథతో ఆ సినిమా రూపొందుతోందని తెలిపారు. అందరి అంచనాలకు మించి వసూళ్లు చేస్తుందన్నారు. కోలీవుడ్ హీరో ప్రదీప్ రంగనాథన్ 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' మూవీ సక్సెస్ మీట్లో నిర్మాత మాట్లాడారు. ఎన్టీఆర్– ప్రశాంత్ కాంబో సినిమాకి 'డ్రాగన్' అనే పేరు పరిశీలనలో ఉన్న సంగతి తెలిసిందే. 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' మాతృకలో టైటిల్ 'డ్రాగన్' (తమిళ్లో). ఇదే విషయాన్ని గుర్తుచేస్తూ.. "ఎన్టీఆర్ 'డ్రాగన్'కి తమిళ్లో వేరే టైటిల్ పెడతారా?" అని ఓ విలేకరి ప్రశ్నించగా రవిశంకర్ స్పందించారు. 'డ్రాగన్' టైటిల్తో వచ్చిన ఈ సినిమా హిట్ కావడం ఆనందంగా ఉందన్నారు. అయితే, ఎన్టీఆర్ సినిమా హై వోల్టేజ్తో కూడిన సినిమా అని, అంతర్జాతీయ స్థాయిలో విడుదల చేసే అవకాశం ఉందన్నారు. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఇటీవల ప్రారంభమై, శర వేగంగా జరుగుతోంది. వచ్చే ఏడాది జనవరి 9న ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. 'లవ్ టుడే'తో యూత్లో మంచి క్రేజ్ సొంతం చేసుకున్న ప్రదీప్ రంగనాథన్ 'రిటర్న్ ఆఫ్ డ్రాగన్'తో మరో విజయం అందుకున్నారు. ఫిబ్రవరి 21న తమిళ్, తెలుగులో విడుదలైన ఈ మూవీ రూ.100 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టింది. ఈ సందర్భంగా హైదరాబాద్లో వేడుక నిర్వహించారు.






# హీరోయిన్గా మారిన చైల్డ్ ఆర్టిస్ట్



సినీరంగంలోకి బాలనటీనటులుగా అడుగుపెట్టి అడియన్స్ హృదయాల్లో స్థానం సంపాదించుకున్న తారల గురించి చెప్పక్కర్లేదు. చిన్న వయసులోనే అద్భుతమైన నటనతో ప్రశంసలు అందుకున్నారు. అతి తక్కువ సమయంలోనే ఎన్నో చిత్రాల్లో నటించి మెప్పించారు. కానీ ఆ తర్వాత చదువుల కోసం సినిమాలకు దూరమై.. ఇప్పుడిప్పుడే రీఎంట్రీ ఇస్తున్నారు. ఒకప్పుడు టాలీవుడ్ ఇండస్ట్రీలో ఆమె చైల్డ్ ఆర్టిస్ట్. తెలుగు కంటే ఎక్కువగా తమిళ్ సినిమాల్లోనే నటించింది. కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ సినిమాతో ఆమెకు మరింత గుర్తింపు వచ్చింది. ఆమె మరెవరో కాదు.. యువీనా పార్థవి. తమిళంలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. అలాగే కోలీవుడ్ స్టార్ హీరోస్ అందరి సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్టుగా మెరిసింది. అమాయకపు మాటలు, అల్లరి చేష్టలతో ప్రేక్షకులకు మరింత దగ్గరైంది. చదువుల కోసం చాలా కాలం సినిమాలకు దూరంగా ఉన్న యువీనా.. ఇప్పుడిప్పుడే సినిమాల్లోకి రీఎంట్రీ ఇస్తుంది. ఒకప్పుడు చైల్డ్ ఆర్టిస్టుగా కనిపించిన ఈ అమ్మడు.. ఇప్పుడు కథానాయికగా వెండితెరపై సందడి చేస్తుంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది యువీనా. రెగ్యులర్ గా గ్లామర్ ఫోటోస్, ట్రెడిషనల్ పిక్స్ షేర్ చేస్తూ నెటిజన్లను ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ అమ్మడు క్రేజీ ఫోటోస్ చూసి షాకవుతున్నారు నెటిజన్స్. ఒకప్పుడు ఎంతో ముద్దుగా కనిపించిన ఈ అమ్మాయి.. ఇప్పుడు గ్లామర్ ఫోజులతో నెట్టింట అరాచకం సృష్టిస్తోందంటూ కామెంట్స్ చేస్తున్నారు. 2013లో ఇవాన్ ఏ కమల్ సినిమాతో సినీరంగంలోకి అడుగుపెట్టింది యువీనా.



### ఎంత రెమ్యునరేషన్ ఇచ్చినా
# ఆ హీరోతో నటించను

దక్షిణాది చిత్రపరిశ్రమలో ఆమె స్టార్ హీరోయిన్. అత్యధిక పారితోషికం తీసుకునే సినీతారలలో ఆమె ఒకరు. నయనతార.. సౌత్ ఇండస్ట్రీని ఏలేసిన అమ్మడు. తెలుగు, తమిళం భాషలలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ప్రస్తుతం తన భర్త, పిల్లలతో ఫ్యామిలీ లైఫ్ ఎంజాయ్ చేస్తూనే మరోవైపు సినిమాల్లోనూ నటిస్తుంది. ఇదిలా ఉంటే.. నయనతార రూ.100 కోట్లు ఇచ్చిన ఓ హీరోతో నటించనని ముఖం మీదే చెప్పేసిందట. జవాన్ సినిమాతో సూపర్ హిట్ అందుకున్న నయన్.. ఈ మూవీ తర్వాత తన పారితోషికం మరింత పెంచిందని టాక్. అయితే ఓ హీరోతో మాత్రం రూ.100 కోట్లు నటించనని చెప్పేసిందట. అతడు మరెవరో కాదు.. శరవణన్. ది లెజెండ్ సినిమాతో హీరోగా వెండితెరకు పరిచయమయ్యాడు. 2022లో విడుదలైన ఈ సినిమా అంతగా హిట్ కాలేదు. తన సినిమాలో నయనతారను కథానాయికగా తీసుకోవాలని చాలా ప్రయత్నాలు చేశాడట. కానీ నయన్ అందుకు ఒప్పుకోలేదు. నయనతారకు బదులుగా, బాలీవుడ్ నటి ఊర్వశి రౌతేలా శరవణన్ సరసన హీరోయిన్గా నటించింది. ప్రస్తుతం బాలీవుడ్ ఇండస్ట్రీలో దీపికా పదుకొనే, అలియా భట్ అత్యధికంగా పారితోషికం తీసుకుంటున్నారు. కానీ రూ.100 కోట్లు ఇచ్చినా అతడి పక్కన నటించనని నయన్ చెప్పినట్లు వార్తలు నెట్టింట హల్చల్ అవుతున్నాయి. దీనిపై ఇప్పటివరకు నయన్ స్పందించలేదు.



# అలాంటి వారికి దూరంగా ఉండండి

### సింగర్ విమర్శల వేళ నటి పోస్ట్

**ముంబయి:** బాలీవుడ్ నటి బిపాసా బసు, ఆమె భర్త కరణ్ సింగ్ గ్రోవర్పై సింగర్ మికా సింగ్ ఇప్పటికే పలుమార్లు తీవ్ర ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఈ దంపతుల వల్ల తాను ఆర్థికంగా ఎంతో నష్టపోయానని పలు ఇంటర్వ్యూల్లో ఆవేదన వ్యక్తంచేశారు. ఈనేపథ్యంలోనే తాజాగా బిపాసా బసు షేర్ చేసిన సోషల్మీడియా పోస్ట్ నెట్టింట వైరల్గా మారింది. విషపూరితమైన వ్యక్తులకు దూరంగా ఉండాలంటూ అందులో రాసి ఉండటం చర్చనీయాశంగా మారింది. "విషపూరితమైన స్వభావం కలిగిన వ్యక్తులు అల్లర్లు సృష్టిస్తారు. తప్పు ఏదైనా సరే నిందలు మాత్రం ఎదుటి వ్యక్తుల మీదే వేస్తారు. ఆ తప్పునకు బాధ్యత మత్రం వహించరు. అలాంటి వ్యక్తులకు ఎప్పుడూ దూరంగా ఉండాలి. ఆ భగవంతుడి ఆశీస్సులు అందరిపైనా ఉండాలి" అని రాసి ఉన్న ఒక సందేశాత్మక పోస్ట్ను బిపాసా తాజాగా ఇన్స్టా స్టోరీస్లో షేర్ చేశారు. సింగర్ వ్యాఖ్యలను తిప్పుకొట్టేందుకే పరోక్షంగా ఆమె ఈ పోస్ట్ పెట్టి ఉంటారని పలువురు నెటిజన్లు భావిస్తున్నారు.




### కట్నం శాసనాల గ్రంథంలో
# షరతులేంటో

### నవ్వులు పూయించేలా 'పెళ్ళి కాని ప్రసాద్' టీజర్

హాస్యనటుడు సప్తగిరి హీరోగా నటిస్తోన్న చిత్రం 'పెళ్ళి కాని ప్రసాద్'. ప్రియాంక శర్మ హీరోయిన్. అభిలాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. కేవై బాబు, భానుప్రకాశ్ గౌడ్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. మార్చి 21న ఈ సినిమా విడుదల కానుంది. ఈనేపథ్యంలోనే తాజాగా ఈ సినిమా టీజర్ను నటుడు ప్రభాస్ విడుదల చేశారు. చిత్రబృందానికి అభినందనలు తెలిపారు. "ప్రసాద్ అనే నేను.. కట్నం శాసనాల గ్రంథంలో ఉన్న రూల్స్ అండ్ రెగ్యులేషన్స్కు గౌరవం ఇస్తూ తరతరాలుగా కట్నం విషయంలో మా తాతముత్తాతలు ఫాలో అవుతున్న షరతులకు కట్టుబడి ఉంటానని మా తాతముత్తాతల మీద ప్రమాణం చేస్తున్నా" అంటూ సప్తగిరి చెప్పే సంభాషణలతో ప్రారంభమైన టీజర్ ఆద్యంతం నవ్వులు పూయించేలా సాగింది.

# ఆస్కార్ మెచ్చిన 'అనోరా'..
### రికార్డులు సృష్టించిన వేశ్య కథ




'అనోరా'.. ఈ ఏడాది ఆస్కార్ వేదికపై ఎక్కువసార్లు వినిపించిన పేరు. మిగిలిన చిత్రాలతో పోలిస్తే ఒకింత తక్కువ బడ్జెట్తో రూపొందిన ఈ చిత్రం దాదాపు ఐదు విభాగాల్లో విజయాన్ని అందుకుని అందరినీ ఆశ్చర్యపరిచింది. ఆస్కార్ వేదికపై ఒకే చిత్రానికి నాలుగు (ఉత్తమ చిత్రం, ఎడిటింగ్, స్క్రీన్ ప్లే, దర్శకుడు) అవార్డులు అందుకున్న వ్యక్తిగా దర్శకుడు సీన్ బేకర్ రికార్డు సృష్టించారు. మరోవైపు, 'ది బ్రూటలిస్ట్', 'ది సబ్ స్టాన్స్', 'డ్యూన్ పార్ట్ 2', 'ఎమిలియా పెరెజ్' వంటి చిత్రాలను వెనక్కినెట్టి ఉత్తమ చిత్రంగా 'అనోరా' ఎంపిక కావడంతో ఈ సినిమా గురించి తెలుసుకునేందుకు ప్రపంచవ్యాప్తంగా సినీప్రియులు ఆసక్తి కనబరుస్తున్నారు.

**అవార్డులు.. రివార్డులు...** విడుదలకు ముందే ఈ చిత్రం అవార్డులు, రివార్డులు అందుకుంది. గతేడాది మే నెలలో జరిగిన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్లో దీనిని ప్రదర్శించగా విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంది. అంతేకాకుండా కేన్స్లో ప్రతిష్ఠాత్మకంగా భావించే 'పామ్ డి ఓర్' అవార్డును సీన్ బేకర్ అందుకున్నారు. నేషనల్ బోర్డ్ ఆఫ్ రివ్యూ రూపొందించిన 10 అత్యుత్తమ చిత్రాల జాబితా–2024లో ఇది చోటు దక్కించుకుంది. రెండు బ్రిటిష్ అకాడమీ ఫిల్మ్ అవార్డ్సను అందుకుంది. తాజాగా జరిగిన ఆస్కార్స్లో ఉత్తమ చిత్రం, ఉత్తమ నటి, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ స్క్రీన్ ప్లే, ఉత్తమ ఎడిటింగ్ విభాగాల్లో పురస్కారాలను కైవసం చేసుకుంది.

# హైప్ను పెంచుతున్న ప్యారడైజ్




వరుస విజయాలతో దూసుకుపోతున్న నాని బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైనప్ చేశారు. నేచురల్ స్టార్ నాని హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ హిట్3 సినిమాకోసం ప్రేక్షకులు ఈగర్గా ఎదురుచూస్తున్నారు అభిమానులు. హిట్ సినిమాల సిరీస్ లో ఇప్పటివరకు విడుదలైన రెండు సినిమాలు మంచి విజయాలను అందుకున్నాయి. ఈ క్రమంలోనే ఇప్పుడు హిట్ 3తో వస్తున్నారు. శైలేష్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా నుంచి ఇటీవలే ఓ టీజర్ ను విడుదల చేశారు. ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా ఈ సినిమాలో కనిపించనున్నాడు నాని. ఇదిలా ఉంటే ఈ సినిమా తర్వాత మరో యాక్షన్ ఎంటర్టైనర్ తో ప్రేక్షకులను పలకరించనున్నాడు. దసరా సినిమాతో మాస్ హీరో ఇమేజ్ సొంతం చేసుకున్నాడు నాని. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా భారీ హిట్ గా నిలిచింది. కానీ కెరీర్లో వన్ ఆఫ్ ది బిగెస్ట్ హిట్ గా దసరా సినిమా నిలిచింది. ఇక ఇప్పుడు మరోసారి శ్రీకాంత్ తో కలిసి సినిమా చేస్తున్నాడు నాని. ఈ సినిమాకు ది ప్యారడైజ్ అనే టైటిల్ ను ఖరారు చేశారు. తాజాగా ఈ సినిమా నుంచి గ్లింప్స్ ను విడుదల చేశారు. నాని మరోసారి తెలంగాణ నేపథ్యంలో సినిమా చేస్తున్నాడు. దసరా సినిమాలో తెలంగా యాసలో మాట్లాడిన నాని ఇప్పుడు మరోసారి తెలంగాణ యాసలో అదరగొట్టనున్నాడు. తాజాగా విడుదల చేసిన వీడియో చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంది. 'ఇది కడుపు మండిన కాకుల కథ.. అమ్మ రొమ్ములో పాలు లేక రక్తం పోసి పెంచిన ఒక జాతి కథ' అంటూ ఈ వీడియోలో వచ్చిన డైలాగ్స్ ఆకట్టుకున్నాయి. అలాగే నాని ఈ సినిమాలో డిఫరెంట్ లుక్ లో కనిపించనున్నాడు. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. త్వరలోనే ఈ సినిమా నుంచి క్రేజీ అప్డేట్స్ రానున్నాయి.



# రష్మికకు గుణపాఠం చెప్పాలి..
### ఎమ్మెల్యే మండిపాటు

నటి రష్మికపై కర్ణాటకలోని మండ్యాకు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే రవి గనిగ మండిపడ్డారు. ఆమె తీరును విమర్శిస్తూ తాజాగా జరిగిన ప్రెస్మీట్లో వ్యాఖ్యలు చేశారు. బెంగళూరు వేదికగా జరుగుతోన్న ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్లో పాల్గొనేందుకు ఆమె అంగీకరించలేదని ఆరోపించారు. ఆమెకు సరైన గుణపాఠం చెప్పాలని అన్నారు. కెరీర్ను ఇచ్చిన ఇండస్ట్రీని గౌరవించడం ఆమె తెలుసుకోవాలని తెలిపారు. "కిరిక్ పార్టీ' అనే కన్నడ సినిమాతో ఈ రాష్ట్రంలోనే తన కెరీర్ను ప్రారంభించారు నటి రష్మిక. ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్కు హాజరు కావాలని కోరుతూ గతేడాది మేము ఎన్నోసార్లు ఆమెను సంప్రదించాం. ఆమె రానని.. కర్ణాటక వచ్చేంత సమయం తనకు లేదని చెప్పింది. అంతేకాకుండా, మా ఇల్లు హైదరాబాద్లో ఉంది. కర్ణాటక ఎక్కడో నాకు తెలియదు అన్నట్లు ఆమె మాట్లాడింది. నాకు తెలిసిన మరి కొంతమంది కూడా సుమారు పదిసార్లు ఆమెను కలిసి ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు. కానీ ఆమె మాత్రం సుముఖత వ్యక్తం చేయలేదు. కన్నడ చిత్రపరిశ్రమ, భాష పట్ల ఆమె అగౌరవంగా వ్యవహరిస్తున్నారు. ఆమెకు సరైన పాఠం నేర్పించాల్సిన అవసరం లేదా?" అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. బెంగళూరు వేదికగా జరుగుతోన్న అంతర్జాతీయ చలన చిత్రోత్సవ ప్రారంభ కార్యక్రమంలో నటీనటులు పాల్గొనకపోవడంపై ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సైతం ఆగ్రహం వ్యక్తం చేశారు. "నటీనటులు, దర్శక నిర్మాతలు ఒకే తాటి మీదకు రావాలి. రాష్ట్రంలో జరిగిన కీలక కార్యక్రమాల్లో పాల్గొనాలి. అలా కానిపక్షంలో అంతర్జాతీయ చలనచిత్రోత్సవం వల్ల ప్రయోజనం ఏమిటి? సినిమా పరిశ్రమకు ప్రభుత్వ మద్దతు కూడా ఎంతో అవసరం అని అందరూ గుర్తుంచుకోవాలి" అని వ్యాఖ్యలు చేశారు. నటీనటుల తీరు మారకపోతే వారిని ఏవిధంగా సరిచేయాలో కూడా తనకు తెలుసన్నారు.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463